నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
సోమవారం 2 ఫిబ్రవరి 2026 పేజీలు 8



8 లో...

# ప్రకాశం 57 ఏళ్ల ప్రస్థానం

## ఆంధ్రకేసరి ఆశయాలకు చిరునామా

## నేడు ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవం

ప్రకాశం జిల్లా అవతరణ కేవలం పరిపాలనా నిర్ణయం కాదు.. అది ఒక చరిత్రాత్మక అవసరం. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు దగ్గరగా పాలన సాగాలన్న సంకల్పంతో 1970 ఫిబ్రవరి 2న ఈ జిల్లా అవతరించింది. గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల నుంచి విడిపోయిన ప్రాంతాలకు ఒక సమగ్ర గుర్తింపునిచ్చిన రోజు అది. స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు పేరు పెట్టడం ద్వారా ఈ జిల్లాకు ఒక విలువల దిశను నిర్దేశించారు. ధైర్యం, నిజాయితీ, త్యాగం ఈ మూడు గుణాలే ఈ జిల్లాకు మార్గదర్శకాలు. ఒంగోలు కేంద్రంగా అభివృద్ధి ప్రయాణం సాగుతూ, ఒంగోలు జాతి గిత్తలు, చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమల ద్వారా ప్రకాశం జిల్లా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. అయితే అభివృద్ధి ప్రయాణంలో ఇంకా చేరాల్సిన లక్ష్యాలు ఎన్నో ఉన్నాయి. సాగునీరు, ఉపాధి, పరిశ్రమల విస్తరణ వంటి అంశాల్లో సమగ్ర దృష్టి అవసరం.

# ఒంగోలు మీదుగా హైస్పీడ్ రైల్ కారిడార్







- కేంద్ర బడ్జెట్ సంక్షేమ వికాసానికి సమతుల్యం
- పెట్టుబడులు, ఉపాధి, అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర నిర్ణయాలు
- పరిశ్రమలు, మౌలిక వసతులతో జిల్లా వృద్ధికి ఊపు
- ఒంగోలు మీదుగా హైదరాబాద్ - చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రకాశం జిల్లాకు అభివృద్ధి ద్వారాలు తెరిచేలా రూపుదిద్దుకుంది. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి సృష్టి, మౌలిక వసతుల విస్తరణనే లక్ష్యంగా తీసుకున్న కేంద్ర నిర్ణయాలు జిల్లాను వృద్ధి పథంలో వేగంగా ముందుకు నడిపించే అవకాశాలు కల్పిస్తున్నాయి. పరిశ్రమలకు అనుకూల విధానాలు, రవాణా సదుపాయాల బలోపేతం, సేవారంగానికి ప్రోత్సాహం వంటి అంశాలతో ప్రకాశం జిల్లా ఆర్థికంగా మరింత బలపడే దిశగా అడుగులు పడుతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అలాగే ప్రకాశం జిల్లాలోని గ్రామీణ జీవనానికి, వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు కొత్త ఆశలు నింపుతోంది. రైతుల ఆదాయం పెంపు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణకు కేంద్రం తీసుకున్న నిర్ణయాలు జిల్లాలోని గ్రామాలకు అభివృద్ధి దారులు వేస్తున్నాయి. వ్యవసాయం-పరిశ్రమల అనుసంధానం, నీటి వనరుల సమర్థ వినియోగం, గ్రామీణ ఉపాధి బలోపేతం వంటి చర్యలతో ప్రకాశం జిల్లా రైతాంగం ఆర్థికంగా మరింత నిలకడ సాధించే దిశగా అడుగులు వేస్తోందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

3 లో...

# వైసిపి డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలు నమ్మరు: మంత్రి స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్ : శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీ అంశాన్ని కప్పిపుచ్చుకునేందుకు వైసిపి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ధ్వజమెత్తారు. ఆదివారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీ అంశాన్ని కప్పిపుచ్చుకునేందుకు వైసిపి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది. కాసుల కక్కుర్తితో జగన్ అండ్ కో శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేశారు. లడ్డు తయారీకి వాడిన కృత్రిమ నెయ్యిలో జంతు కొవ్వు అవశేషాలు ఉన్న మాట వాస్తవం. శ్రీవారి భక్తుల మనోభావాలు కాపాడడంలో మేం రాజీపడే ప్రసక్తే లేదు. శ్రీవారి ప్రసాదం కల్తీ చేయకపోతే నాటి టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఏ బ్యాంకు అకౌంట్‌కి రూ.4 కోట్ల 60 లక్షలు ఎలా వచ్చాయి.. కమిషన్లు తీసుకొని అర్హతలేని కంపెనీలకు నెయ్యి సరఫరా టెండర్లు ఇచ్చింది వాస్తవం కాదా...? కోట్లాదిమంది భక్తుల ఇలవేలు శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసిన పాపం ఊరికేపోతుందా.. జగన్ నీచ రాజకీయాల్ని ప్రజలు ఛీ కొడుతున్నారని మంత్రి స్వామి మండిపడ్డారు.

# అమృత్ 2.0 అంకురార్పణ

## రూ.484 కోట్లతో ఒంగోలులో అమలుకు శ్రీకారం

## అమృత్-1లో గుండ్లకమ్మ నీరు ఒంగోలు తెచ్చిన ఎమ్మెల్యే దామచర్ల

## అమృత్-2.0 ముందుకు తీసుకువెళ్లేలా క్షేత్రస్థాయి కార్యాచరణ



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో 30 ఏళ్ల నాటి పాత పైప్‌లైన్లు మార్చాలి. నగరవాసులకు రానున్న 30 ఏళ్లకు ఇబ్బంది లేకుండా కొత్త పైప్‌లైన్లు వేయాలి. అంతా కలిపి అటు, ఇటు 60 ఏళ్ల ప్రస్థానాన్ని ముందుకు తీసుకెళ్లాలి. నగర ప్రజలకు ఇంటింటికి కొళాయిల ద్వారా ప్రతి రోజు తాగునీరు అందించాలి. ఒంగోలులో రోజు తాగునీటిని సరఫరా చేయాలనే దశాబ్దాల నగరవాసుల కళను సాకారం చేయాలి. ఇదీ సింపుల్‌గా చెప్పాలంటే ఇటీవల ఒంగోలు నగరానికి మంజూరైన అమృత్-2.0 పథకం అంతిమ లక్ష్యం. ఈ పథకం అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. రూ.484 కోట్ల విలువైన భారీ ప్రాజెక్టు ఒంగోలులో పట్టాలెక్కబోతుంది. అమృత్ 2.0 ప్రాజెక్టుకు అంకురార్పణ మరి కొద్దిరోజుల్లోనే జరగబోతుంది. ఒంగోలు అభివృద్ధి కాముకుడు దామచర్ల జనార్ధన్ సారధ్యంలో ఫిబ్రవరిలో పట్టాలెక్కబోతున్నట్లు సమాచారం. అందుకు సంబంధించిన సాంకేతిక విషయాలన్నీ క్లియర్ చేసే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ప్రాజెక్టు టెండర్లు పూర్తి చేసుకొని అగ్రిమెంట్ స్టేజీలో ఉంది. నగరవాసుల దశాబ్ధల కళ నెరవేరేందుకు అవసరమైన ప్రాజెక్టుకు అంకురార్పణ జరుగుతుండటం పట్ల హర్షం

మిగతా 6లో





## ఘనంగా ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో కళల పండుగ

# వ్యక్తిగత ధూషణలే వైకాపా రాజకీయం

## బాధ్యత లేని మాటలు, అపవిత్ర రాజకీయాలు

## అంబటి అరెస్టు ఓ గుణపాఠం కావాలి: డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: వైసీపీ మాటలు రాజకీయంగా దిగజారితే, వారి చర్యలు మత విశ్వాసాలను అపవిత్రం చేస్తున్నాయంటూ ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విమర్శించారు. గుంటూరులో ముఖ్యమంత్రి చంద్రబాబును ధూషించిన వైసీపీ నేత అంబటి రాంబాబు అరెస్ట్ గుణపాఠంగా ఉండాలంటూ అమరావతి గ్రౌండ్స్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అంటేనే బూతుల పార్టీ అని మరోసారి



మిగతా 6లో

## సీనియర్ నాయకుడు దొంతిని స్వామిరెడ్డి మృతి



వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం మండలం వేటపాలెంలోని సర్వోదయ కాలనీకి చెందిన సీనియర్ నాయకుడు దొంతిని స్వామి రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మృతి వార్త తెలుసుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్ట సమయంలో పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా ఇచ్చారు. స్వామి రెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతితో వేటపాలెం ప్రాంతం ఒక సీనియర్ నాయకుడిని కోల్పోయిందని పలువురు విచారం వ్యక్తం చేశారు.




## మండల విద్యాశాఖాధికారి ఉద్యోగ విరమణ సభ

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ఉద్యోగ విరమణ వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమం ఆదివారం గ్రామంలోని యార్లగడ్డ వారి కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1989 లో స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి 2005 లో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా 2017లో మండల విద్యాశాఖ అధికారిగా 36 సంవత్సరాల పాటు విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలను ఉపాధ్యాయులు కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు సత్యనారాయణ ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ శాలువాలతో సన్మానం జరిపారు. కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపుదాడి

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలో పేకాట స్థావరంపై ఆదివారం ఎస్సై ఖాదర్ బాషా ఆధ్వర్యంలో పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 790 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాలు పడితే శాఖా పరమైన చర్యలు తప్పవని అన్నారు కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు ఉండాలి: ఎస్సై

పిట్టలవానిపాలెం, మేనేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఉత్తర్వులు మేరకు బాపట్ల డిఎస్పి మరియు బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ హరికృష్ణ ఆదేశాల ప్రకారం నేషనల్ హైవే 216 రహదారిపై నాకా బంద్ నిర్వహిస్తూ బైక్ నడిపేటువంటి ప్రతి ఒక్కరు హెల్మెట్లను ధరించి వాహనాలను నడపాలని మరియు హెల్మెట్ యొక్క ఉపయోగాలను తెలియ పరచి, వాహనాల యొక్క పత్రాలను తనిఖీ చేస్తూ సరియైన పత్రాలు లేని వాహనదారులకు చలానాలు విధించుచూ, వాహనాలు నడిపేటప్పుడు తీసుకో వలసిన జాగ్రత్తలను వాహనదారులకు వివరించుచున్న చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ పోలీసు సిబ్బంది, హైవే పెట్రోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## 8న ఇంకొల్లులో హేతువాద, మానవవాద తరగతులు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు రావిపూడి వెంకటాద్రి మీటింగ్ హాల్‌లో ఈనెల 8వ తేదీన హేతువాద మానవవాద అధ్యయన తరగతులు జరుగుతాయని సెంటర్ అధ్యక్ష, కార్యదర్శులు మేడూరి సత్యనారాయణ, నల్లమోతు రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం 24వ ద్వైవార్షిక మహాసభలు, గ్రంథావిష్కరణలు, వార్షికోత్సవ బహిరంగ సభ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మత విశ్వాసాలు–సైన్స్ వాస్తవాలు, సెక్యులరిజం – మానవవాదం, విశ్వంలో మానవుడు, మానవవాదం–స్వేచ్ఛా సమాజ నిర్మాణం అంశాలపై వక్తలు మాట్లాడుతారన్నారు. హేతువాద మానవవాద వ్యాసాలు, రాడికల్ హ్యూమనిజం, ఆధునిక హేతువాద మానవవాద తత్వవేత్త రావిపూడి వెంకటాద్రి గ్రంథాలను అతిథులు ఆవిష్కరిస్తారన్నారు. సాయంత్రం 5 గంటలకు 35వ వార్సికోత్సవ సభ జరుగుతుందన్నారు.

# లింగోద్భవస్వామి ఆలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు



పిట్టలవానిపాలెం, మేనేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థానంలో మాఘమాసము పౌర్ణమి ఆదివారం సందర్భంగా సూర్య నమస్కారములు మహా సౌర హోమము రుద్రాభిషేకము కుంకుమ పూజా కార్యక్రమాలు అత్యంత వైభవముగా జరుపబడినవి ఆలయ అర్చక స్వామి దండిభట్ల జానకి రామ శర్మ ఆధ్వర్యంలో గుంటూరుకు చెందిన ఋత్వికులచే ఈ కార్యక్రమం శోభాయమానముగా జరిపించబడినది. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని సూర్య నమస్కారములు వారు కూడా చేసి ఆరోగ్య ఐశ్వర్యములు అనుగ్రహించమని సూర్య భగవానుని ప్రార్థించారు వచ్చిన భక్తకోటికి దేవస్థానం తరపున తీర్థప్రసాద వినియోగములు జరుపబడినవి. ఈ కార్యక్రమంలో చందోలు గ్రామస్తులతో పాటు ఇతర గ్రామాల నుంచి అనేకమంది భక్తులు విచ్చేశారని దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పరిమి రామకృష్ణ సాయిబాబు ట్రస్ట్ బోర్డు సభ్యులు... కొత్త మాసు ధనలక్ష్మి, బాదుగుల రాజ్యలక్ష్మి, ఉండవల్లి శ్రీమన్నారాయణ, పొట్లూరు వాణి, ఉయ్యూ టరు వెంకటేశ్వరరావు, బుడ్డా నాగరాజు, చెట్టుపల్లి సంపూర్ణ, దొప్పలపూడి ఉషారాణి పాల్గొన్నారని ఆలయ ఇవో జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.

## మార్టూరులో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహనం



మార్టూరు, మేజర్ న్యూస్: ఏపీ సీఎం చంద్రబాబుపై అనుచిత వైఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు దిష్టిబొమ్మను మార్టూరులో దహనం చేశారు. టిడిపి నాయకులు కామినేని జనార్ధన్, ఎస్.కె రజాక్ ఆధర్యంలో దిష్టిబొమ్మ దహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తొండెపు ఆదినారాయణ, బాపట్ల జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు కాకోలు వెంకటేశ్వర్లు, బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాటి నాగేశ్వరావు, మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అడుసుమల్లి శీను, సీనియర్ నాయకులు గన్నవరం బుడే, యూనిట్ కో కన్వీనర్ సకల ఆంజనేయులు, సీనియర్ నాయకులు మువ్వ సాంబ శివరావు, కో కన్వీనర్ మందపాటి అంజయ్య, డీలర్ గొట్టిపాటి వెంకట్రావు, గుర్రం శ్రీనివాసరావు, పల్ల పాటి విజయకుమార్, కన్వీనర్ బాబి నాయక్, జెట్టి శివ, విజయ్ కుమార్ నాయక్, ఐ టి డి పి, జంపని సాంబశివ రావు, సీనియర్ నాయకులు మురికిపూడి ప్రభు దాసు, మాజీ ఎం.పి.టి.సి షేక్ మస్తాన్ వలి, మాజీ ఉపసర్పంచ్ తిరుమల శెట్టి వెంకట నారాయణ, సీనియర్ నాయకులు తమ్ములూరి యలమంద, తదితరులు పాల్గొన్నారు.



## అనంతవరంలో విజయ నర్సింగ్ హోమ్ మెడికల్ క్యాంపు

యద్దనపూడి, మేజర్‌న్యూస్: విజయ నర్సింగ్ హోమ్ మెడికల్ క్యాంపు అనంతవరం గ్రామం లో టిడిపి నాయకులు గుదే తారకరామారావు, కొరిటాల వంశీకృష్ణ, ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ క్యాంపు కి 250 మంది కి కీళ్ల, సమస్యలకు శర్మ, సమస్యలకు బాధితుల నిర్మలమైన స్కాన్, హెయిర్, సమస్యలు పరిశీలించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుదే తారక రామారావు, కొరిటాల వంశీకృష్ణ, శ్రీనివాసరావు, మేనేజర్ ఎస్.కె జానీ, ఎస్.కె అబ్దుల్, ల్యాబ్ ఇంచార్జ్ ఎస్.కె ఎరినా, ఝాన్సీ, సునీల్, అనురాధ, శర్మ, అలర్జీ, డాక్టర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయునికి లక్ష తమలపాకుల పూజ





అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా స్వామివారికి లక్ష తమలపాకుల పూజ ఆదివారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాతః కాల సుప్రభాతం, గోపూజ, బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం, అలంకరణ తదుపరి వేదపండితులు అర్చకులు ఉభయ దాతలు వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ చేశారు. వినాయక స్వామి, సుబ్రహ్మణ్య స్వామి వారికి జీవధ్వజ ఉష్ణవాహనానికి నారికేళఫల సమర్పణ తదుపరి గణపతి పూజ ఋత్విక్వరుణ తదనంతరం 11ఆవృత్తములుగా దేవస్థానం వేదపండితులు అర్చకులు లక్ష తమలపాకులు పూజ కార్యక్రమము నిర్వహించారు. తదనంతరం స్వామివారికి మహానివేదన పంచహారతులు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా న్యూ మార్నింగ్ స్టార్ ట్రావెల్స్‌అధినేత పొనకాల శ్రీనివాసరావు దంపతులు వ్యవహరించారు. పూజలో దాతలతో పాటు జువాది సతీష్ దంపతులు, జువాది అశోక్ దంపతులు పాల్గొన్నారు . పూజ అనంతరం దేవస్థానం వేదపండితులు, అర్చకులు ఉభయదాతలను, భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## సింగరకొండలో గిరి ప్రదక్షిణ

అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండలో మాఘ మాస శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆదివారం గిరి ప్రదక్షిణ కార్యక్రమం జరిగింది. ఈ గిరి ప్రదక్షిణ లో భాగంగా సాయిబాబా దేవాలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయం, నాగేంద్ర స్వామి వారి దేవాలయం, కనక దుర్గమ్మ వారి దేవాలయం, అయ్యప్పస్వామి దేవాలయం, 99 అడుగుల అభయాంజనేయ స్వామి దేవాలయం, రామ స్తూపం, చుట్టూ గోపాలపురం మీదుగా సింగరకొండ లోకి వచ్చి పైకి వెళ్లే మెట్ల మార్గం వరకు ప్రదక్షిణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేషారెడ్డి శిష్య బృందం దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు చుండూరు మురళీ సుధాకర్ రావు. రమా సుందరి శిష్య బృందం 250 మంది భక్తులతో కింద గిరి ప్రదక్షిణ జరిగింది.

## కుల మతాల మధ్య చిచ్చు పెడుతున్న జగన్‌రెడ్డి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో కుల,మత,ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు చేయటం నీచ సంస్కృతికి నిదర్శనమని కుప్పం పులివెందుల కాపు బలిజ మహా పాదయాత్ర రథసారథి వేల్పూరు శ్రీనివాసరావు విమర్శించారు. ఆదివారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అంబటి నీచమైన వ్యాఖ్యలు అందులో భాగమే నన్నారు. గతంలో వైయస్ రాజశేఖర రెడ్డి కేవలం సిఎం పదవి కోసం హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టి 400 మంది మరణాల కు కారణభూతుల య్యారన్నారు. వంగవీటి హత్యను 40 సంవత్సరాల కాలం రాజకీయాలు కోసం వైయస్ కుటుంబం వాడుకున్నదన్నారు. లక్షలాది మంది ప్రజలు డిమాండ్ చేసినా రంగా పేరు జిల్లా కు పెట్టకుండా అవమానం జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేశారన్నారు. అంబటి రాంబాబు ముసుగులో కమ్మ,కాపు కులాల మధ్య చిచ్చు కోసం కుట్రలు చేస్తున్న జగన్.రాజశేఖరరెడ్డి కళ్ళల్లో ఆనందం కోసం కాపు కులాన్ని అంబటి రాంబాబు అవమానం చేశారన్నారు. రాజకీయాల్లో పదవులు కోసం,ఆర్థిక ప్రయోజనాల కోసం బానిసత్వం చేసే వారి పట్ల కులం జాగ్రత్తగా ఉండాలని కోరుతున్నాననీ శ్రీనివాసరావు కోరారు. రాజకీయ బానిసత్వం చేసే వారికి కులం మద్దతు ఉండదన్నారు. ఆత్మ గౌరవం లేని రాజకీయ నాయకులు సమాజం కు అత్యంత ప్రమాదం కరమని వేల్పూరి పేర్కొన్నారు.

## మహాసేన వ్యవస్థాపకులతో ఆకుపాటి భేటీ



పామూరు, మేజర్‌న్యూస్: మహా సేన వ్యవస్థాప కులు రాజేష్ మహాసేనను కాకినాడ జిల్లాలోని ఉత్తరకంచి గ్రామం లోని వారి నివాసంలో పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేష్ మహాసేనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

# ఒంగోలు మీదుగా హైస్పీడ్ రైల్ కారిడార్

**సూర్యప్రతినిధి, ఒంగోలు**





కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ప్రకాశం జిల్లాకు అభివృద్ధి దిశగా కొత్త అవకాశాలను తెచ్చిపెడుతుందని రాజకీయ, ఆర్థిక వర్గాలు విశ్లేషిస్తున్నాయి. దేశ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రూపొందించిన ఈ సమతుల్య బడ్జెట్‌లోని కీలక ప్రతిపాదనలు ప్రకాశం జిల్లాకు కూడా ప్రత్యక్షంగా, పరోక్షంగా లాభం చేకూర్చే అవకాశముందని భావిస్తున్నారు.

క్రిటికల్ మినరల్స్, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశ్రమల ప్రోత్సాహం వంటి అంశాలకు కేంద్రం పెద్దపీట వేయడంతో ప్రకాశం జిల్లా పారిశ్రామికాభివృద్ధికి బలమైన పునాది పడనుంది. ముఖ్యంగా జిల్లాలో ఉన్న ఖనిజ వనరులు, పరిశ్రమలకు అనుకూల భూభాగం దృష్ట్యా కేంద్ర విధానాలు పెట్టుబడిదారులను ఆకర్షించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. హైస్పీడ్ రైలు కనెక్టివిటీ, రహదారి అభివృద్ధి వంటి మౌలిక వసతుల ప్రణాళికలు అమలులోకి వస్తే, ప్రకాశం జిల్లా వాణిజ్య కేంద్రాలతో మరింత బలమైన అనుసంధానం ఏర్పడనుంది. దీని వల్ల వ్యవసాయ ఉత్పత్తులు, పరిశ్రమల సరుకు రవాణా సులభమై స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించనుంది. అలాగే ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం, డేటా సెంటర్లకు కేంద్రం ప్రకటించిన పన్ను ప్రోత్సాహకాలు ప్రకాశం జిల్లాలో కొత్త పరిశ్రమల స్థాపనకు దోహదపడే అవకాశముందని విశ్లేషిస్తున్నారు. ఈ పరిశ్రమల ద్వారా జిల్లాలోని యువతకు ఉద్యోగావకాశాలు గణనీయంగా పెరిగే పరిస్థితి కనిపిస్తోంది. పర్యాటక రంగంపై కేంద్ర బడ్జెట్‌లో చూపిన ప్రత్యేక దృష్టి కూడా ప్రకాశం జిల్లాకు కలిసొచ్చే అంశంగా మారనుంది. కొండ ప్రాంతాలు, తీర ప్రాంతాలకు సమీపం వంటి భౌగోళిక ప్రయోజనాలను వినియోగించుకుని పర్యాటక అభివృద్ధి జరిగితే, స్థానికులకు ఉపాధి లభించే అవకాశాలు పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. మొత్తంగా కేంద్ర బడ్జెట్‌లోని అభివృద్ధి లక్ష్యాలు రాష్ట్రం ద్వారా ప్రకాశం జిల్లాకు విస్తరిస్తే, జిల్లా ఆర్థికంగా మరింత బలోపేతం కానుందని అంచనా వేస్తున్నారు. కేంద్ర-రాష్ట్ర సమన్వయంతో ఈ అవకాశాలను అందిపుచ్చుకుంటే ప్రకాశం జిల్లా అభివృద్ధి పథంలో ముందడుగు వేయనుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

### వికసిత్ భారత్ దిశగా బడ్జెట్: మంత్రి స్వామి

రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన అంశాల్లో మరింతగా దూకుడుగా వెళ్లేందుకు కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్టు సహకరించేలా ఉందని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. రాష్ట్రం అమలు చేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విదానానికి ఈ బడ్జెట్ మరింత సహకరించేలా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎంఎస్ఎంఈలపై ఎక్కువగా దృష్టి సారించింది. వీటిని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉంది. మహిళలు, రైతులు, యువత సాధికారిత సాధించేలా బడ్జెట్ ఉంది 2047 వికసిత్ భారత్ డెవలప్డ్ ఎకానమీగా మారేందుకు ఇది ఉపయోగపడుతుంది.

### ప్రకాశం మరింతగా అభివృద్ధి: మంత్రి గొట్టిపాటి

ఆర్థిక మంత్రి ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ ద్వారా రాష్ట్రానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కోకోనట్, జీడి, కోకో, చందనం లాంటి పంటలకు ఊతమిచ్చేలా బడ్జెట్ ఉందన్నారు. ఏఐ సహా వివిధ టెక్నాలజీలు, నెక్స్ట్ లెవల్ ఆఫ్ రిఫార్మ్సుకు వెళ్తుంది. రెన్యువబుల్ ఎనర్జీ, వన్ గ్రిడ్ నేషన్ దిశగా బడ్జెట్ ఉంది. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించారు. మెరుగైన జీవన ప్రమాణాలు, ఈజ్ ఆఫ్ లివింగ్ కోసం దోహదం చేసేలా బడ్జెట్ ఉంది. తిరుపతి, అమరావతి వంటి ప్రాంతాలు ఈ హైస్పీడ్ కారిడార్లల్లో కవర్ అవుతాయి.

### మౌలిక, సంక్షేమ రంగాలకు పెద్దపీట: మాగుంట

వికసిత్ భారత్ 2047 విజన్‌కు అనుగుణంగా లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి, నిర్మలా సీతారామన్ రూ.53.47 లక్షల కోట్లతో తొమ్మిదో సారి ప్రవేశపెట్టిన 2026-27 పూర్తిస్థాయి బడ్జెటులో 3 కర్తవ్యాల రూపకల్పనతో మౌలిక, సంక్షేమ రంగాలకు పెద్దపీట వేశారని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఏపిలో మినరల్ కారిడార్, బెంగాల్ నుండి గుజరాత్ వరకు రవాణా సదుపాయ కారిడార్, 3 కెమికల్ రీచర్చ్ పార్కులు, టెక్స్ టైల్స్ పార్కులు, 20 జలమార్గాల అభివృద్ధి, 7 నగరాల మధ్య హైస్పీడ్ రైళ్ళు, 3 ఆయుర్వేద ఎయిమ్స్ వైద్యశాలలు, ప్రతి జిల్లాలో బాలికలకు హాస్టళ్ళు, 2 హైటెక్ ఔషధ విద్యా సెంటర్లు, 5 వేల విద్యుత్ బస్సులు, విదేశీ ఆస్తుల తప్పనిసరి వెల్లడి, పన్నుల పరిధిలోకి మానవ వనరుల సరఫరా సంస్థలు, కార్పోరేట్ కొనుగోళ్ళపై పన్ను పెంపుదల, 500 చేపల సరస్సులు, విధ్యాసంస్థల్లో ల్యాబ్స్, జరిమానా చెల్లించే వారికి శిక్ష మినహాయింపు, వ్యక్తిగత ఆదాయ పన్ను యదాతథం, 15 పురావస్తు కేంద్రాల అభివృద్ధి, డేటా సెంటర్లకు పన్ను మినహాయింపు, రాష్ట్రాలకు రూ.1.4 లక్షల కోట్లు కేటాయింపు, అధిక వస్తువులకు పన్నులు తగ్గింపు బడ్జెటులోని ముఖ్యాంశాలు. విభజన లోటులోని ఆంధ్రప్రదేశ్ వినతిని మన్నించి, పోలవరానికి రూ.3,320 కోట్లు, అమరావతికి రూ.1,129 కోట్లతో పాటు తదితర పనులకు నిధులు కేటాయించి, సమతుల్య బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేకంగా మాగుంట కృతజ్ఞతలు తెలియజేశారు.

### రాష్ట్రాభివృద్ధికి ఊతం: ఎమ్మెల్యే దామచర్ల

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి ఊతం ఇచ్చేలా ఉందని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ చెప్పారు.

**కేంద్ర బడ్జెట్ సంక్షేమ వికాసానికి సమతుల్యం**

**పెట్టుబడులు, ఉపాధి, అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర నిర్ణయాలు**

**పరిశ్రమలు, మౌలిక వసతులతో జిల్లా వృద్ధికి ఊపు**

**ఒంగోలు మీదుగా హైదరాబాద్ - చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్**

ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో.. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు ప్రాజెక్టులకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా కేటాయింపులు చేయడం శుభ పరిణామం అన్నారు. డేటా సెంటర్లు, క్లౌడ్ స్టోరేజ్ లకు 2047 వరకు టాక్స్ హాలిడే ప్రకటించడం, కొబ్బరి పంటకు ప్రోత్సాహకాలు, సేవా, పర్యాటక, వైద్య రంగాలకు ఇచ్చిన కేటాయింపులు ఆయా రంగాల్లో అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. బెంగళూరు - చెన్నై హై స్పీడ్ రైలు కారిడార్ ద్వారా ప్రకాశం జిల్లా అభివృద్ధికి అడుగులు పడుతుందన్నారు. ప్రతి జిల్లాలో బాలికల కోసం ప్రత్యేక హాస్టల్, క్యాన్సర్ మందులపై సుంకాల తగ్గింపు, టీడీఎస్ రేట్ల తగ్గింపు, సుంకాల తగ్గింపు ద్వారా ఫోన్లు, విద్యుత్ వాహనాలు మరింత తక్కువ ధరకు ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. అమరావతి అభివృద్ధికి నిధుల కేటాయింపు, ఏపీలోని పట్టణాల్లో నీటి సరఫరా, మురుగునీటిని కాలువల నిర్మాణం, రహదారులు వంతెనలు నిర్మాణానికి నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు.

### గ్రామీణాభివృద్ధికి దిశానిర్దేశం చేసిన బడ్జెట్: ఉగ్ర

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గ్రామీణ ప్రాంతాలు, రైతాంగ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించబడిందని టీడీపీ జిల్లా అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అంశాలు ప్రకాశం జిల్లాలోని వెనుకబడిన మండలాలకు మేలు చేసేలా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా నీటి వనరుల అభివృద్ధి, రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించే చర్యలు జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకతను పెంచే దిశగా కీలకంగా మారనున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ బడ్జెట్‌లోని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే కనిగిరి నియోజకవర్గంతో పాటు ప్రకాశం జిల్లా మొత్తం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందని ఉగ్ర నరసింహారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ పార్కులో శ్రీరామ్ వైద్యశిబిరం





ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతి నెల మొదటి ఆదివారం వాకర్స్ ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆదివారం ఉదయం ఒంగోలు ముంగమూరు రోడ్డులోని చెన్నకేశవస్వామి లేఔట్ నందు గల ఎన్టీఆర్ పార్కులో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 150 మంది పేషెంట్లు పాల్గొని ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ, హెచ్.బి, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, పాదాల నరాల స్పర్శపరీక్ష, ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్షలు లాంటి సుమారు రూ.5వేల విలువ గల పరీక్షలు ఉచితంగా పొందడం జరిగింది. అనంతరం ఎముకలు, కీళ్లఆరోగ్యం గురించి షుగర్ రోగులు తీసు కొనవలసిన జాగ్రత్తలు, ఆహార నియమాలు గురించి అవగాహన కల్పించారు. ఈ వైద్యశిబిరం నందు ప్రముఖ ఎముకలు, నరాలు, కీళ్ళ మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ చాపల వంశీ కృష్ణ, క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ ముప్పరాజు దీప్తి, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ కగ్గా చైతన్య ప్రియ అందరినీ పరీక్షించి తగిన సూచనలు, సలహాలు అందజేశారు.

## వైఎస్ షర్మిలారెడ్డి 'ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర' విజయవంతం కావాలి

**వల్లూరమ్మ దేవాలయంలో కాంగ్రెస్ బృందం విశేష పూజలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: పనికి ఆహార పథకం యధావిధిగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి ఫిబ్రవరి 2వ తేదీ నుండి చేపడుతున్న 'ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర విజయవంతం కావాలని వల్లూరమ్మ దేవస్థానంలో కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫిబ్రవరి 2 అనంతపురం బండ్లపల్లి గ్రామంలో నుండి రాష్ట్రవ్యాప్త యాత్రకు శ్రీకారం చుట్టారు. పూజా కార్యక్రమానికి ప్రత్యేకతిగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఆధ్వర్యంలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పేదల కడుపు కొడుతున్న బిజెపి చేపడుతున్న గ్రామీణ ఉపాధి హామీలోని కోతలను మహాత్మాగాంధీ పేరును ఈ హామీ పథకానికి తీసివేయడానికి నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి చేపట్టబోయే యాత్ర విజయవంతం కావాలని కోరారు. కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర కొండేపి నియోజకవర్గంలో కూడా ప్రయాణిస్తుందని ఈనెల 13వ తేదీ రచ్చబండ కార్యక్రమం కూడా నిర్వహిస్తామని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేసి పేదలకు అండగా ఉండేది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కాకర్లపూడి వేణు యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు మహేష్, ఎస్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు రాజారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏసుపోగు దావీదు, కొండేపి నియోజకవర్గ నాయకులు రాజేష్, అంజన్, రవిచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి: ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి





కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గం లోని 6 మండలాలలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 14 వ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 14 సంవత్సరాలు గా శ్యామల వెంకట రెడ్డి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు .టాలెంట్ టెస్టుల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ మాట్లాడుతూ ప్రతిభా పరీక్షల ద్వారా పోటీ తత్వాన్ని అలవరచుకోవాలన్నారు. విద్యార్థులు చెడు మార్గాల వైపు వెళ్లకుండా చిన్నతనం నుంచే విద్య పైనే దృష్టి సారించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఫౌండేషన్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టాలెంట్ టెస్ట్ నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు .సహకరించిన ప్రధానోపాధ్యా యులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. టాలెంట్ టెస్టుకు 600 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో ప్రథమ బహుమతి 20 వేలు యం శ్రీవర్ధన్ రెడ్డి ,మోడల్ స్కూల్ కనిగిరి ,రెండవ బహుమతి 15 వేలు వి.రుచిత శ్రీప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కనిగిరి, 3వ బహుమతి 10 వేలు జి.సుప్రియ కదిరి వెంకట నరసయ్య, లక్ష్మమ్మ జడ్పి ఉన్నత పాఠశాల శిలంవారిపల్లి, 4వ బహుమతి రూ.7 వేలు, ఎస్‌వి శ్రీలక్ష్మి కొత్త ఏరువారిపల్లి జడ్పి ఉన్నత పాఠశాల కనిగిరి, 5వ బహుమతి రూ.5 వేలు డి.లోహిత ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కనిగిరి దక్కించుకున్నారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, శ్యామల కాశిరెడ్డి, డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ చేతుల మీదు గా అందజేశారు.



## మాఘ పూర్ణిమ.. ఆకట్టుకున్న ఈశ్వరుని రూపం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాఘ పూర్ణిమ సందర్భంగా స్వామివారికి విశేష పూజలు, పూల అలంకరణ సేవలు, అభిషేకాలు నిర్వహించారు. సందర్భంగా ఆలయంలో సహస్రదీపార్చన కార్యక్రమం వైభో పేతంగా జరిగింది. కంచిలో ఏకాంబరేశ్వర స్వామి వారిని అమ్మవారు వివాహం చేసుకునే ఘట్టం రీతిలో తీర్చి దిద్దిన రంగవల్లుల ప్రతిమ భక్తులను ఆకట్టుకుంది. ఆలయ అర్చక స్వాములు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతీ అమ్మవారికి రెండు వెండి హస్తాలు బహుకరణ



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కొలువైయున్న శ్రీ పార్వతి అమ్మవారికి దాత వెండి వస్తువులు సమర్పించారని దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. శ్రీ పార్వతి అమ్మ వారు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం భట్టిప్రోలు గ్రామానికి చెందిన తూనుగుంట్ల రమేష్..నాగ సుధారాణి ల కుమార్తె కీర్తన,అల్లుడు వెలుగూరి శరత్చంద్ర కుమార్ లు రూ 94 వేల విలువ కలిగిన 251 గ్రాముల వెండితో తయారు చేయించిన హస్తాలను ఆదివారం ఉదయం దేవస్థాన కమిటీ అధ్యక్షులకు దేవాలయం నందు అప్పగించిన నేపథ్యంలో పూజ చేసి అమ్మవారికి అలంకరించడం జరిగిందన్నారు. దాతలకు దేవస్థానం కమిటీ ధన్యవాదములు తెలియ జేసిందని సాయిబాబా.



## యనమదలలో నేడు మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి పర్యటన

- రూ. 6 కోట్లకుపైగా పనుల ప్రారంభం
- సీసీ రోడ్లు, ఆర్అండ్‌బి రహదారి, సబ్‌స్టేషన్ ప్రారంభం

యద్దనపూడి, మేజర్‌న్యూస్: యద్దనపూడి మండలం యనమదల గ్రామంలో సోమవారం రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విస్తృత పర్యటన నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేయనున్నారు. ఉదయం 10.30 గంటలకు యనమదల గ్రామంలో రూ.65 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి, ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. 10.45 గంటలకు రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు. 11 గంటలకు రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రహదారికి శంకుస్థాపన చేయనున్నారు. 11.30 గంటలకు యనమదల గ్రామంలో రూ.4.65 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి అందజేయనున్నారు.

## మార్కాపురం జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజ కవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిచే మార్కాపురం జిల్లా ఎస్‌టియు క్యాలెండర్‌ను, స్టిక్కర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పడిన కొద్ది రోజులలోనే చొరవ తీసుకోని, జిల్లా క్యాలెండర్ ను రూపొందించిన ఎస్ టి యు ఉపాధ్యాయ యూనియన్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది, ఇదే విధంగా ఉపాధ్యాయులకు చక్కటి సేవలు అందించగలరని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా అధ్యక్షులు టి.కె.యస్. ప్రసాద్, జిల్లా గౌరవ సలహాదారులు యస్.వి. రాఘవరెడ్డి, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఖాదర్ బాషా, జిల్లా అదనపు ఆర్థిక కార్యదర్శి జెడ్‌సి రంగయ్య, జిల్లా సిపియస్ కార్యదర్శి యేలం వేణు గోపాల్, జిల్లా కార్యదర్శులు శివాపురం రమేష్, యస్ గురవయ్య, గిద్దలూరు, కొమరోలు, రాచర్ల అధ్యక్ష ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు పి.రామ్ ప్రసాద్, ఎన్.ఆర్.చంద్రమోహన్, జె.ఎమ్.శివ ప్రసాద్, బెల్లం వేణు గోపాల్, గిద్దలూరు మండల అసోసియేట్ అధ్యక్షులు బి.వి.నారాయణ, గిద్ద లూరు మండల ఉపాధ్యక్షులు వై.రవిచంద్రా రెడ్డి, కార్య వర్గ సభ్యులు ఎ.వి.రమణ, రాజ నరసింహ, శివ శంకర్, దుర్గా ప్రసాద్, యస్‌వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోడిజీ విద్యాలయం ఫంక్షన్‌లో కలెక్టర్ వినోద్‌కుమార్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



బాపట్ల సూర్యలంక బీచ్ రోడ్డులోని ప్రోడిజీ విద్యాలయం ఫస్ట్ యానివర్సరీ ఫంక్షన్ కార్యక్రమం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ శ్రీ వినోద్ కుమార్ గారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ, విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మలిచే శక్తివంతమైన ఆయుధం అని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, నైతిక విలువలు, క్రమశిక్షణ, సృజనా ఒత్మక ఆలోచనలు, నాయకత్వ లక్షణాలు పెంపొందిం ఓచుకోవాలని సూచించారు. ప్రోడిజీ విద్యాలయం తక్కువ కాలంలోనే నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల సర్వాంగీణ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే విధంగా ఉపాధ్యాయులు పనిచేయడం వల్ల భవిష్యత్‌లో ఉత్తమ పౌరులు తయారవుతారని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని కలెక్టర్ గారు పేర్కొన్నారు. పలురంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తామ్ర పత్రం పతకాలు జ్ఞాపికలను బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఐఏఎస్ అందచేసారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులుతల్లిదండ్రులు పిడి రాధా మాధవి,డీఎంహెచ్ వో,ఐ & పి ఆర్ ఏ డి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**సూర్యప్రతినిధి, బాపట్ల**



ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, జిల్లా కలెక్టరేట్ తో పాటుగా ప్రతి రెవెన్యూ డివిజన్ లో మరియు మండల తహశీల్దార్ల కార్యాలయాలలో ను తహశీల్దార్లు, ఎంపీ డి ఓ లు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని, వీవవనెశీయిఖఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని, పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.



## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

చుందూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: చుందూరు మండలం ఆలపాడు గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం లో ఆదివారం శ్రీ సీతారాముల వారి 75వ కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో,వేద మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దేవస్థాన అభివృద్ధి,ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ మహోత్సవంలో చుందూరు మండలానికి చెందిన కూటమి నాయకులు,పార్టీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆశాజనకంగా బడ్జెట్



దొనకొండ, మేజర్‌న్యూస్: కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ అమలు లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని దొనకొండ మండల బిజెపి మాజీ అధ్యక్షులు రోడ్ల వెంకట్రావు అన్నారు. దేశ అభివృద్ధి ప్రజల సంక్షేమని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా విద్య వైద్యం వ్యవసాయం మహిళల సాధికారత మౌలిక సదుపాయాలు పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు మధ్యతరగతికి పన్ను రాయితీలు యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా ఈ బడ్జెట్ కీలకంగా ఉందని ఐటి ఫార్మా బయోఫార్మా రంగాలకు ప్రోత్సాహం అందించేలా బడ్జెట్ ఉన్నదన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కూడా దోహదపడేలా ఉందని అన్నారు.

## ఘనంగా గరుడోత్సవం



బాపట్ల, మేజర్‌న్యూస్: శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణ మహోత్సవంలో భాగ ఓంగా ఆదివారం ఉద యం స్వామి వారికి కళ్యాణ మహోత్సవం హోమం విశేష పూజలు నిర్వహించి సాయంత్రం స్వామివారి గరుడోత్సవం బాపట్ల పురవీధుల్లో ఘనంగా ఉత్సవం నిర్వహించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: మంత్రి గొట్టిపాటి

## ముప్పవరంలో మంత్రి గొట్టిపాటి గ్రీవెన్స్ సెల్ - సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు మంత్రి ఆదేశాలు

పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో పనిచేసి, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని ముప్పవరం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, ప్రతిఅర్జీని మంత్రి శ్రద్ధగా పరిశీలించారు. అనంతరం ఆయా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత అని మంత్రి తెలిపారు. గ్రీవెన్స్ కార్యక్రమాలు ప్రజలకు



ప్రభుత్వం దగ్గరగా ఉందనే నమ్మకాన్ని కలిగిస్తాయని, ప్రతి అర్జీను సమగ్రంగా పరిశీలించి పరిష్కారం చూపేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలలోని పార్టీ కార్యకర్తలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్, నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, బత్తుల వెంకట్రావు, ఓబుల్ రెడ్డి, గొట్టిపాటి కాజా స్వామి, వలపర్ల సుబ్బారావు, అమర్తలూరి చిన్న, అల్లం నేని బ్రహ్మానంద స్వామి, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, యెనికపాటి శ్రీనివాసరావు, యెనికపాటి కృష్ణమోహన్, గుదిబండ్ల చిన్న ఆదిరెడ్డి, పోనాటి రామాంజనేయులు సింగరు, భాషను చౌదరి బాబు, గడ్డం నాగేశ్వర రావు, రావులసింగరకొండ తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడిగా శ్రీకాంత్ నియామకం



పొదిలి, మేజర్‌న్యూస్;తెలుగు దేశం పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఐటీడీపీ అసెంబ్లీ అధ్యక్షుడిగా శ్రీకాంత్ గిద్దలూరి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. పార్టీ సిద్ధాంతాల పట్ల శ్రీకాంత్ చూపిస్తున్న నిబద్ధత, సంస్థాగత పనుల్లో ఆయన చురుకైన పాత్ర మరియు యువతతో ఆయనకు ఉన్న బలమైన అనుబంధాన్ని పరిగణనలోకి తీసుకుని పార్టీ ఈ బాధ్యతను అప్పగించింది. శ్రీకాంత్ గిద్దలూరి నియామకం పట్ల మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి , ఆయన తనయుడు యువ నాయకులు కందుల విఘ్నేష్ రెడ్డి లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు శ్రీకాంత్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో ఐటీడీపీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియా వేదికగా పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో శ్రీకాంత్ కీలక పాత్ర పోషించాలని వారు సూచించారు.

# పలువురికి మంత్రి గొట్టిపాటి పరామర్శ





పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని పలు గ్రామాలలో పాల్గొని పలువురిని పరామర్శించారు. కోటపాడు గ్రామంలో వీరగంధం వాసు అమ్మమ్మ శ్రీలక్ష్మమ్మ ఇటీవలే పరమపదించగా ఆదివారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామంలోని శానంపూడి మస్తాన్రావు ఇటీవలే గుండె ఆపరేషన్ చేయించుకోగా మంత్రి గొట్టిపాటి వారి ఇంటికి వెళ్లి మస్తాన్‌రావు పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. ,చందలూరు గ్రామంలో పలు కుటుంబాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. యడవల్లి శ్రీరాములు కుమారుడు లక్ష్మీకాంతయ్య ఇటీవల మరణించగా మంత్రి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముప్పనేని జానకిరామయ్య మాతృమూర్తి సుబ్బరావమ్మ ఇటీవలే మరణించగా దశదిన కార్యక్రమం సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అమర్తలూరి తిరుపతయ్య ఇటీవలే అనారోగ్యంతో పరమపదించగా మంత్రి గొట్టిపాటి వారి ఇంటికి వెళ్లి తిరుపతయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ,మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్, నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, కర్రీ వెంకట సుబ్బారావు, బత్తుల వెంకట్రావు, ఓబుల్ రెడ్డి, గొట్టిపాటి కాజా స్వామి, వలపర్ల సుబ్బారావు, అమర్తలూరి చిన్న, అల్లంనేని బ్రహ్మానందస్వామి, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, యెనికపాటి శ్రీనివాసరావు, అమరలింగస్వామి, పరంధామయ్య, యెనికపాటి కృష్ణమోహన్, గుదిబండ్ల చిన్న ఆదిరెడ్డి, పోనాటి రామాంజనేయులు సింగరు, బాచిన చౌదరిబాబు, గడ్డం నాగేశ్వరరావు, రావుల సింగరకొండ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా సీఎంఆర్‌ఎఫ్: ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజల కష్టాల్లో తోడుగా నిలవడమే నిజమైన ప్రజాసేవ ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తరపున సీఎం సహాయం అందేలా కృషి చేయడం నా బాధ్యత అని ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అమరావతి గ్రౌండ్స్‌లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 55 మంది లబ్దిదారులకు మొత్తం రూ. 29,13,056లు విలువైన చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవే రాజకీయం - సంక్షేమమే ధ్యేయంగా కనిగిరి నియోజకవర్గంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు నిరంతరం అండగా సీఎం సహాయానిధి ఒక కీలక ఘట్టంగా నిలిచిందన్నారు. ఈ ఏడాది ఒక్క జనవరి నెలలోనే ప్రమాదాలు, అనారోగ్యాలు, అత్యవసర పరిస్థితుల్లో చిక్కుకున్న 155 మంది లబ్దిదారులకు గాను మొత్తం రూ. 1.06 కోట్ల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు 155 కుటుంబాలకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, కృష్ణారెడ్డి, ఖాజా రహంతుల్లా, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నాట్య కళాకారులకు ఎమ్మెల్యే ప్రశంసలు




కందుకూరు, మేజర్ న్యూస్: గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో స్థానం సంపాదించుకున్న కందుకూరుకు చెందిన నాట్యకళాకారులను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ఘనంగా సత్కరించారు. గత ఏడాది డిసెంబర్ 27వ తేదీన హైదరాబాదులో, భారతి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి కళావైభవం -2 కార్యక్రమం జరిగింది. దీనికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు హాజరయ్యారు. కాగా కందుకూరు పట్టణంలోని శ్రీ నటరాజ నాట్యమండలి మరియు సరస్వతి నిలయానికి చెందిన 16 మంది చిన్నారులు పోటీల్లో పాల్గొని అత్యద్భుతమైన నృత్య ప్రదర్శన ఇచ్చారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో స్థానం సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా కందు కూరులోని టిడిపి కార్యాలయంలో నాట్యమండలి నిర్వాహకులు తిరుమల శెట్టి వెంకట దత్తేశ్వరి, ప్రేమ్ కుమార్, చిన్నారులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.

# బిసివై పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

## రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా న్యాయవాది నర్రావుల శ్రీనివాసరావు నియామకం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారత చైతన్య యువజన పార్టీ ప్రకటించిన ప్రతిష్టాత్మక స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో ప్రకాశం జిల్లాకు చెందిన ప్రముఖ న్యాయవాది నర్రావుల శ్రీనివాసరావుకు కీలక స్థానం లభించింది. న్యాయవాద వృత్తిలో ఉంటూనే, ప్రజా సమస్యలపై ఆయనకున్న అవగాహన, పార్టీ సిద్ధాంతాల పట్ల ఆయనకున్న నిబద్ధతను గుర్తించిన బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆయనను ఈ పదవికి ఎంపిక చేశారు. ఈ నియామకంపై న్యాయవాది శ్రీనివాసరావు స్పందిస్తూ 'బిసివై పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో సభ్యునిగా నన్ను నియమించ డం పట్ల పార్టీ అధినేత రామచంద్ర యాదవ్‌కి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన నాపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా, పార్టీ బలోపేతానికి నా వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

# గ్రామీణ ప్రజల ఐక్యతకు నిదర్శనం తిరునాళ్లు: ఎమెల్యే జివి



దర్శి, మేజర్‌న్యూస్: అన్నదాతల ఆరుగాలం కష్టపడి శ్రమించి పంటలు చేతికి వచ్చిన తర్వాత రైతులు తమ ఇష్ట దైవానికి తిరునాళ్ల నిర్వహించటం ఏళ్ల తరబడి వస్తున్న ఆనవాయితీ అని, ఈ తిరునాళ్లలో ప్రజల ఐక్యతకు నిదర్శనమని పలనాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఎంత రోజుల మండలంలోని రవారంలో ఆదివారం జరిగిన కొండ గురునాథ స్వామి తిరునాళ్లలో ఆయన పాల్గొన్నారు. తిరునాళ్ల సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో ఐదు ప్రభలను ఏర్పాటు చేశారు. దర్శి మండలం శేషంవారిపాలెం సిద్దిన చెందిన టిడిపి నాయకులు ఒక ప్రభను ఏర్పాటు చేయగా ముండ్లమూరు మండలంలోని కమ్మవారిపాలెం వేముల బ్రహ్మ గ్రామాలకు చెందిన టిడిపి కార్యకర్తలు ప్రభలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా రాముడుపాలెం తిమ్మాపురం గ్రామాల్లో కూడా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రభలను ఏర్పాటుచేశారు. ఆప్రభల వద్దకు వెళ్లి నిర్వాహకులతో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, గుంటూరు జిల్లా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జున్ మాట్లాడారు. కార్యక్రమానికి ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు, విగ్రహానికి జీవి ఆంజనేయులు, మక్కిన మల్లికార్జున్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దర్శి, ముండ్లమూరు మండలాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు జిల్లా పోలీసు 'మీకోసం' తాత్కాలిక రద్దు : ఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు సోమవారం ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ మేరకు జిల్లా ప్రజలు గమనించి రావద్దని సూచించారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు సిగ్గుచేటు: దాసరి



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైసీపీ నేతల భాషా సంస్కృతి రోజురోజుకూ దిగజారిపోతోందని టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి దాసరి వెంకటేశ్వర్లు దుయ్యబట్టారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు నోరు తెరిస్తే బూతులు తప్ప మరేమీ రావడం లేదని, ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండటం రాష్ట్రానికే అవమానమని ఆయన ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వైసీపీ అరాచక రాజకీయాలపై కడిగిపారేశారు. కుటుంబాలను రోడ్డుపైకి లాగడం వైసీపీ నైజం గతంలో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు కుటుంబ సభ్యులను, ఆడబిడ్డలను కించపరిచిన చరిత్ర వైసీపీదని దాసరి గుర్తు చేశారు. ఆనాడు గౌరవ సభను కౌరవ సభగా మార్చినందుకే, చంద్రబాబు ముఖ్యమంత్రిగా గెలిచిన తర్వాతే సభలో అడుగుపెడతానని ప్రతిజ్ఞ చేసి, నేడు ప్రజల ఆశీస్సులతో ఘనవిజయం సాధించారని పేర్కొన్నారు. ఇటీవలి గుంటూరులో అంబటి అసభ్య భాష వైసీపీ నిజస్వరూపాన్ని బయటపెట్టిందని, ఇలాంటి వ్యక్తులను బహిష్కరించాలని ఆయన కోరారు.

## అంబటి రాంబాబును పార్టీ నుంచి బహిష్కరించాలి



ఎస్.ఎన్.పాడు, మేజర్‌న్యూస్: సీఎం నారా చంద్రబాబును ఉద్దేశించి వైసిపి నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.యన్. విజయ్‌కుమార్ అన్నారు. నోటికి అడ్డు అదుపు లేకుండా నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసి దేశంలో విజనరీ లీడర్‌గా గుర్తింపు పొందిన చంద్రబాబును అసభ్య పదజాలంతో తిట్టడంపై ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కల్తీ లడ్డు విషయంలో అడ్డంగా దొరికిన జగన్ అండ్ కో చేసిన అవినీతి నుంచి ప్రజల దృష్టి మరలచటానికి ఇటువంటి వ్యాఖ్యలు చేయటం దుర్మార్గమన్నారు. గతంలో నోరుపారేసున్న కారణంగానే, ప్రజలు వైకాపాకు 11 సీట్లుకి పరిమితం చేశారని, ఘోర పరాజయం ఎదురైనా అంబటి రాంబాబుకు సిగ్గురావడం లేదని మండిపడ్డారు.

## వ్యక్తిగత ధూషణలే వైకాపా రాజకీయం

**మొదటి పేజీ తరువాయి** నిరూపించుకుందన్నారు. అంబటి లాంటి బూతుల నేతపై చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే మిగతా నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడటం నేర్చుకుంటారన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై మాట్లాడే సామర్థ్యం లేకపోవడమే వైసీపీ నేతలను ఈ తరహా వ్యక్తిగత ధూషణల రాజకీయాలకు నెట్టుతోందని వ్యాఖ్యానించారు. వైసీపీ రాజకీయ విమర్శల స్థానంలో అసభ్య వ్యాఖ్యలను ఎంచుకుంటూ క్రమంగా వైసీప్‌గా దిగజారుతోందని విమర్శించారు. అదేవిధంగా, వైసీపీ పాలన కాలంలో పవిత్రమైన తిరుపతి లడ్డూ విషయంలో తలెత్తిన వివాదాలు కోట్లాది భక్తుల మత విశ్వాసాలను తీవ్రంగా దెబ్బతీశాయని తెలిపారు. కలియుగ దైవంగా భావించే శ్రీ వెంకటేశ్వర స్వామికి సంబంధించిన ప్రసాదంలో కల్తీ ఆరోపణలు రావడం అత్యంత విచారకరమన్నారు. నెయ్యి శాంపిల్స్‌లో వెజి టేబుల్ ఫ్యాట్‌తో పాటు జంతు కొవ్వు కలిసినట్లు ఎన్‌డిడిబి కాఫ్ ల్యాబ్ నిర్ధారించిన ఆధారాలు ఉన్నప్పటికీ, ఆ అంశంపై బాధ్యత తీసుకోవాల్సిన వైసీపీ నాయకత్వం దబాయింపు, బెదిరింపుల రాజకీయాలకు పాల్పడిందని తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ సమావేశంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మినేని వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు వివిఆర్ మనోహరావు, ఐవి నారాయణ, గుడిపాటి ఖాదర్, సంధాని, షరీఫ్, నాయకులు పాల్గొన్నారు.

## అభయ ప్రదాయకుడు ఆంజనేయ స్వామి

### చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య



ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: ఆంజనేయ స్వామి జ్ఞానానికి మాత్రమే కాకుండా ధైర్యసాహసాలకు పెట్టింది పేరని చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య పేర్కొన్నారు. హనుమంతుడు శ్రీరామ భక్తి సామ్రాజ్యానికి అధిపతిగా మాత్రమే కాకుండా విశ్వాసంతో శ్రీరామచంద్రుని సేవించి ఆయన అనుగ్రహానికి పాత్రుడయ్యాడని వివరించారు. ఆంజనేయ స్వామి భక్తుల పాలిట అభయ ప్రదాత అని పేర్కొన్నారు,ఆదివారంఒంగోలు కొండమీద శ్రీ గిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చిన్మయ మిషన్ సంయుక్త నిర్వహణలో శ్రీగిరి గో క్షేత్రభవన్‌లో ఏర్పాటైన బాలవిహార్‌శిక్షణ తరగతులలో పవిత్ర చైతన్య పాల్గొని విద్యార్థులకు జీవితంలో ఉపకరించే కొన్ని విషయాల గురించి తెలియ చెప్పారు. హనుమాన్ చాలీసా శ్లోకాలతో పాటు గోవింద నామాలను విద్యార్థులచేత పఠింప చేశారు. అంత్యాక్షరి పోటీలో విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి బాల విహార్ శిక్షణ తరగతులను పర్యవేక్షించారు. విద్యార్థులకు ప్రసాదాలను అందజేశారు.

మొదటి పేజీ తరువాయి వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ప్రాజెక్టు భారీ ప్రాజెక్టు కావడంతో సవాల్‌లు కూడా అదే స్థాయిలో ఉన్నట్లు విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఇందులో ఉన్న సవాల్‌లు.. ఇతర విషయాలను పరిశీలిస్తే...

# అమృత్ 2.0 అంకురార్పణ

### 2014లోనే నీటి సమస్యకు పరిష్కారం

నగర ప్రజలకు రోజూ తాగునీరు ఇవ్వాలనే ప్రశ్న తలెత్తినప్పుడు నీటి వనరులు ఏంటనే ప్రశ్న తలెత్తుతుంది. సమాధానంగా అమృత్–1 పథకం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తయారు చేశారు. ఒంగోలుకు చెంతనే ఉన్న గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి నీరు తీసుకొని నగరానికి నీరిచ్చేలా శ్రీకారం చుట్టారు. 2014లో ఆయన మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిచిన క్రమంలో బీజం వేశారు. గుండ్లమ్మ ప్రాజెక్టు నుంచి తాగునీటిని ఒంగోలు కు తీసుకు వచ్చేందుకు అప్పట్లో అమృత్–1 పథకం ద్వారా రూ.123 కోట్లతో కొత్త పైప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. ఈప్రాజెక్టు 2014–19 కాలంలో 90 శాతం పూర్తి అయ్యింది. గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి 1200 దయా సామర్థ్యం కలిగిన తాగునీటి పైప్‌లైన్‌ను ఏర్పాటు చేసి ఒంగోలుకు నీరు తీసుకువచ్చారు. ప్రాజెక్టు నుంచి ఏ పరిస్థితుల్లోనైనా ఒంగోలుకు నీరు తీసుకునే విధంగా అప్పట్లో ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకువచ్చారు. అమృత్–1 పనులు 90 శాతం పూర్తి అయ్యాయి. పనులు తుది దశలో ఉన్న క్రమంలో 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయకుండా పక్కన పెట్టేసింది. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రెండోసారి 2024లో ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత అప్పటి పెండింగ్ పనులు క్లియర్ చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. అమృత్–1లో మిగిలిన పనులు పూర్తికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీంతో అమృత్ –2 పనులన్నీ కొత్త పైప్‌లైన్ల ఏర్పాటు, కొత్త ట్యాంకుల నిర్మాణంపై దృష్టి కేంద్రీకరించారు.

### నిధుల సమస్యకు పరిష్కారం


ఇంత పెద్ద ప్రాజెక్టు అమలుకు అవసరమైన నిధులు సమకూర్చడం ఆషామాషీ కాదు. అయితే ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ విజ్ఞాపన మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒంగోలు నగరపాలక సంస్థను భాగస్వామిగా చేస్తూ అమృత్ 2.0 పథకం ద్వారా నిధులు సమకూర్చింది. మొత్తం రూ.484 కోట్ల విలువైన ప్రాజెక్టుకు ప్రభుత్వాల ఆమోదం లభించింది. ఇందులో రూ.424 కోట్లు కేవలం కొత్త పైప్‌లైన్లు ఏర్పాటు, ఫిల్టర్‌బెడ్‌లు, ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణానికే కేటాయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో పాటు నగరపాలకసంస్థ వాటా నిధి 15వ ఆర్థిక సంఘం నిధులు, ఇతర గ్రాంటుల ద్వారా చెల్లించేలా పైస్థాయిలో ఒప్పందాలు జరిగాయి.

### ఇంజినీర్లకు పెద్ద సవాల్

ఒంగోలు నగరంలో 583 కిలోమీటర్ల మేర ఉన్న పాత పైపులైనును తొలగించి వాటి స్థానంలో ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా సామర్థ్యాన్ని పెంచి కొత్త పైప్‌లైన్ వేయాలి. కొత్తగా మరో 36 కిలోమీటర్లు ఇప్పటి వరకు పైప్‌లైన్లే లేని ప్రాంతాలకు పైప్‌లైన్ల వేయాలి. మూడు చోట్ల నీటిని ఫిల్టర్ చేసేందుకు అసరమైన ఫిల్టర్‌బెడ్‌లు కట్టాలి. అందులో ఒకటి త్రోవగుంట, రెండోది టిడ్కో ఇళ్ల ప్రాంతం, మూడోది హిల్ టవర్ ప్రాంతంగా గుర్తించారు. కొత్త ప్రాజెక్టులో 18 ప్రాంతాల్లో కొత్త ఓవర్ హెడ్ ట్యాంకులు కూడా కట్టాలనేది ప్రతిపాదన. అందుకు అసరమైన ప్రాంతాలను ఎంపిక చేసి డిపిఆర్‌లో పొందుపరిచారు. ఇందులో పాత పైప్‌లైన్లు అంటే దాదాపు 30 నుంచి 40 ఏళ్ల పాత వాటిని తొలగించి, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడం పెద్ద సవాల్ కానుంది. ఈప్రాజెక్టు పూర్తి చేయడానికి కాంట్రాక్టరుకు 18 నెలల వ్యవధిలో ఈ పనులు జరిగే క్రమంలోనే నీటి సరఫరా నిలిపివేయకుండా పనులు చేయాల్సి ఉంది. తాగునీటి సరఫరాలో ఇబ్బందులను ఎప్పటి కప్పుడు అధిగమించి ముందుకు వెళ్లడం ఇంజినీర్లకు పరీక్ష కానుంది. నగరపాలకసంస్థ, ప్రస్తుతం అమృత్ 2.0 పనులు పర్యవేక్షిస్తున్న ప్రజారోగ్యశాఖ, కాంట్రాక్టర్‌గా ఉన్న మెగా ఇంజనీరింగ్ కంపెనీ ముగ్గురు సమన్వయంతో ఎదుర్కోవాల్సి ఉంటుంది.

### మూల కారకుడు దామచర్ల

ఇప్పటి వరకు ఒంగోలు నగర అభివృద్ధిలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేరు సుస్థిరంగా ఉంది. నగర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మెగా తాగునీటి ప్రాజెక్టు దిగ్విజయం అయితే దామచర్ల జనార్దన్ పేరు నగర ప్రజలు ఒంగోలు చరిత్రలో లిఖించనున్నారు. తాగునీటి ప్రాజెక్టు పేరు చెబితే మొదటిగా పలికే పేరు దామచర్ల జనార్దన్ కానున్నారు. ఈ తాగునీటి పనులకు అమృత్–1, అమృత్–2 అనేవి ప్రభుత్వాలు పెట్టిన పేర్లు, అయితే నీటి పనులు మాట చెబితే ఒంగోలులో వినిపించే పేరు మాత్రం ఈ పథకాలకు మూల కారకుడిగా దామచర్ల పేరు ప్రజల నోట వినవస్తోంది.



## భక్తజన పారవశ్యం..

## లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యల పరిణయోత్సవం

ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: ఒంగోలు గోపాల్‌నగరం ఒకటవ వీధిలో లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య దేవస్థానంలో లోక కళ్యాణార్థం సకల జనుల క్షేమం కోరి ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో అభివృద్ధి చెందాలని ఆదివారం కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ముందుగా నిర్వాహకులు దేవస్థాన ఆవరణలో చూడచక్కని కళ్యాణ వేదికను ఏర్పాటు చేశారు. వేదికపై లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారిని ఒకవైపు గోపయ్య స్వామి వారిని మరొకవైపు కొలువు తీర్చి భక్తుల హర్షధ్వానాల నడుమ వేదమంత్రోచ్ఛారణ నడుమ ఆద్యంతం భక్తిరసభరితంగా నయన మనోహరంగా కళ్యాణోత్సవం సాగింది. అర్చక స్వామి బరూరి సుబ్రహ్మణ్యం, ఋత్విక బృందం స్వామి అమ్మవార్లకు కంకణధారులను చేసి నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. శుభ ముహూర్త వేళ, స్వామి అమ్మవార్లకు జీలకర్ర బెల్లం పెట కన్యాదానం మాంగల్య పూజ, మాంగల్యధారణ. తలంబ్రాల సమర్పణ, మాల మార్పిడిని మంగళ వాయిద్యాల మధ్య శాస్త్రబద్ధంగా నిర్వహించారు. అనంతరం పుష్పార్చనను జరిపించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాలను లక్ష్మీ తిరుపతమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.



## అంబటి రాంబాబు వ్యాఖ్యలు సిగ్గుచేటు

### - మీడియాతో కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల ప్రభాకర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైసిపి నాయకులు అంబటి రాంబాబు వ్యాఖ్యలు సిగ్గు చేటు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని కాపు నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఒంగోలు టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాపు ఉద్యమ నాయకుడు, కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల ప్రభాకర్ మాట్లాడారు. నీలాంటి చీడ పురుగు మాట్లాడిన విధానానికి నిస్సుగుతో కాపు జాతి తలదించుకునే విధంగా ఉన్నది. మీలాంటి నాయకులవలె ఈ రాష్ట్ర ప్రజలు ప్రతిపక్ష హోదాను కూడా రాకుండా తీర్పు ఇచ్చిన మీకు సిగ్గు రాదని, రేపు రాబోయే 2029 ఎన్నికల్లో ప్రజలు వైసిపీకీ కనీసం ఓటు శాతం కూడా లేకుండా ఎలక్షన్ కమిషన్ వైసిపి పార్టీ రద్దు చేసే విధంగా ప్రజలు తీర్పు ఇస్తారని, కాపులు చంద్రబాబు వెంట ఉన్నారని భవిష్యత్తులో కూడా ఉంటారని కోలా ప్రభాకర్ తెలియజేశారు. నగర అధ్యక్షులు బందారు మదన్ మాట్లాడుతూ నిన్న అంబటి రాంబాబు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడు గురించి తన తల్లి గురించి సభ్య సమాజం తలదించుకునే విధంగా మాట్లాడడం చాలా బాధగా అనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాపు నాయకులు బేతంశెట్టి హరిబాబు, తోటకూర వెంకట్రావు, వరద నరసింహారావు, దాసరి సుబ్బారావు, కాపు నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో పొదిలి యూనిట్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల

పొదిలి, మేజర్‌న్యూస్ :ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ నాన్–గెజిటెడ్ గవర్నమెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ పొదిలి తాలూకా యూనిట్ రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ



పథకాలు ప్రజల్లోకి సమర్థవంతంగా వెళ్లడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమని కొనియాడారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీ జీవో పొదిలి యూనిట్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సందని భాష, అసోసియేట్ అధ్యక్షులు నాగూర్ వలి, ట్రెజరర్ విజయ, ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, కళా ప్రపూర్ణ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసరావు, ఆదిలక్ష్మి, పుణ్యవతి, కె అనూష, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ భాషాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నేడు గిద్దలూరు పట్టణంలోని ముస్లిం షాదిఖానలో జరిగిన ఉర్దూ కోర్స్ సర్టిఫికెట్లు పంపిణీ మౌలానా అబ్దుల్ రషీద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీం, ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడిసె మెహబూబ్ భాష హాజరై ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉర్దూ, అరబి భాషల సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో మౌలానా అబ్దుల్ రషీద్ బిలాల్ మసీద్ ఇమామ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి గిద్దలూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల విద్యార్థిని విద్యార్థులకు ఉర్దూ, అరబ్బీ భాషల కోర్సులను నిర్వహిస్తూ ఈ ప్రాంతంలో ఉర్దూ భాషాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తూ సహాయ సహకారాలు అందిస్తున్న అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ రహీంకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం సామాజిక వర్గమే కాకుండా సమాజంలోని మేధావులు విద్యావంతులు గ్రహించి ఉర్దూ భాషను కాపాడుకోవడానికి తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి నెల 20వ తేదీ లోపు బిలాల్ మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ రషీద్‌ని సంప్రదించి అడ్మిషన్లు పొందవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మౌలానా అబ్దుల్ రషీద్, అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీం, అల్ మదద్ ఫౌండేషన్ సభ్యులు రహంతుల్లా, ముస్లిం మైనారిటీ అభివృద్ధిసంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గుడిసె మెహబూబ్ బాషా, ముఫ్తీ అసదుల్లా, మౌలానా అబ్దుల్ హక్, మౌలానా అబ్దుల్ గఫార్, హాఫిజ్ ఉస్మాన్, హాఫిజ్ ఉమర్, హాఫిజ్ తస వూర్, హాఫిజ్ సాదిక్, హాఫిజ్ యాసీన్, దాదా పీరా, సయ్యద్, సయ్యద్ పీరా ఖాన్, సలీం, షేక్ మస్తాన్ వలి, షేక్ నూర్ అబ్దుల్, షేక్ మహమ్మద్ ఆశిక్, షేక్ మొహమ్మద్ అలీ, షేక్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: పవిత్ర మాఘ మాస పౌర్ణ మి సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉలవపాడులో వేంచేసియున్న శ్రీరాముల వారి ఆలయం నందు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీ కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షుడు బాపనపల్లి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడు బలసా సురేష్ కుమార్, కార్యదర్శి పొన్నూరురామాం జనేయులు, ట్రెజరర్ దివ్యానంద గుప్తా, కమిటీ సభ్యులు మేడ సుబ్రహ్మణ్యం, మేడ శ్రీనివాసరావు, మద్దాలి ఆంజనేయులు, బాపనపల్లి పవన్ కుమార్, ఒక్కలగడ్డ మణికంఠ పలువురు పాల్గొన్నారు.



## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేష పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేకం విగ్రహానికి ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో నెలకొల్పి దేవ స్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహబాబు ఆధ్వర్యంలో దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసా దుశర్మ పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టును ఇతర దేవతామూ ర్తులను పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించి తీర్ధప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలు చేసి కర్పూరహారతులు ఇచ్చారు. అనంతరం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన



చీరాల, మేజర్‌న్యూస్: డా. బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన చీరాలలో అంబేద్కర్ భవన్ లో ఆదివారం జరిగింది. డా. బి.ఆర్. అంబేద్కర్ ఉద్యోగుల ,సంఘం ఏపీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో "సంఘం శరణం గచ్ఛామి" అనే నాటకాన్ని ప్రదర్శించారు.ఈ నాటకంలో అంబేద్కర్ చిన్ననాటి కష్టాలు, సమాజంలో ఎదుర్కొన్న వివక్ష, విద్య ద్వారా సాధించిన విజయాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం, భారత రాజ్యాంగ నిర్మాతగా చేసిన సేవలను హృద్యంగా చూపించారు. బుద్ధుడు బోధించిన సమానత్వం, శాంతి, మానవత్వ సిద్ధాంతాలు అంబేద్కర్ జీవితానికి ఎలా దిశానిర్దేశం చేశాయో నాటక రూపంలో వివరించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై నాటకాన్ని ఆసక్తిగా వీక్షించారు. అంబేద్కర్ ఆశయాలు నేటి తరానికి చేరేలా నాటకం సాగిందని ప్రేక్షకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ వరికూటి అమృతపాణి,కట్టావినయ్ కుమార్, ఎస్ జే. చిరంజీవి, ఎన్.పోలస్, జి. హరిహరరావు, ఏ. రామరావు, చుండూరి వాసు, దామర్ల శ్రీకృష్ణ మరియు అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## వీరభద్రాపురంలో ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో వెలసి ఉన్న ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సుఖశాంతుల కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పువ్వాడి జయమ్మ, పువ్వాడి చిన లక్ష్మయ్య, టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, బూత్ ఇంచార్జ్ గొడుగులూరి కిరణ్, పూనాటి వెంకటేశ్వర్లు, ధనింకుల రవి, పూనాటి పుల్లయ్య, పూనాటి ప్రభాకర్, పూనాటి భాస్కర్, గొడుగులూరి మోహన్ రావు, వంకాయలపాటి అనంతరావు, మన్నే చంద్రశేఖర్, పూనాటి ఆదినారాయణతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పద్మజ సేవానిరతి మరువలేనిది



దర్శి, మేజర్‌న్యూస్: పాఠశాల లోని చదివే విద్యార్థుల అభ్యున్నతికి హెచ్ఎం పద్మజా గురు ప్రసాద్ నిరంతరం కృషి చేశారని ఆమె సేవలు మరువలేనివని వక్తలు అన్నారు. శ్రీవేంకటేశ్వర కళ్యాణ మం డపంలో బీసీఎఫ్ ఆధ్వర్యంలో రాజాంపల్లి ప్రాథమిక పాఠశాల ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.యం.ఆర్ పద్మ జ గురుప్రసాదు ఉద్యోగ విరమణ మహోత్స వాన్ని టీ.రాజశేఖర్ అధ్యక్షతన ఘనంగా జరి గింది. బి.వెంకటరావు సభ అధ్యక్షతన జరి గింది. ఈ సమావేశంలో పద్మజ గురించి వక్తలు మాట్లాడుతూ అటు కుటుంబాన్ని, ఇటు పాఠ శాలను ఎంతో ఉన్నతంగా తీర్చి దిద్ది ఎటువంటి సమస్యలు లేకుండా విద్యార్థుల అభివృద్ధికి 35 సం పాటు సేవలు దించారాని అతి పెద్ద కుటుంబానికి పెద్దకోడలిగా మిగతా కుటుంబ సభ్యులకు ఆదర్శనీయంగా ఉంటూ కుటుంబ అభివృద్ధి కొరకు నిరంతరం పరితపిం చేవారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్ జిల్లా కార్య దర్శి మీనిగ శ్రీను, ఏపీటిఎఫ్ పూర్వపు అధ్యక్షులు వి.జనార్ధన రెడ్డి, యూటీఎఫ్ మండల అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ఏపీటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, అధ్యక్షులు బి.రంగారావు, బిసిఈఎఫ్ కోశాధికారి ప్రసాద రావు, సహాధ్యక్షులు పి.నజీర్, వేణు, పి.ఖాసిం, బి.శ్రీనివాసులు, పి.రంగారావు, వెంకటరెడ్డి, మానవతా జిల్లా ప్రధాన కార్యదర్శి కపురం శ్రీనివాస రెడ్డి, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## గుడిపాటిపల్లి గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రయాణికుల సౌకర్యార్థం వెలిగండ్ల మండలంలోని వెదుళ్ల చెరువు, గుడిపాటిపల్లి గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి కోరారు. ఆది వారం కనిగిరిలోనే ఆర్టీసీ డిపోలో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కనిగిరి నుండి వెదుళ్ళచెరువు, గుడి పాటిపల్లి, పూలికుంట్ల, మోటుపల్లి, అగ్రహారం, వెలిగండ్ల కట్ సింగిల్, గండ్లోపల్లి గ్రామాలకు బస్సులు తిరిగేవి. కాని ప్రస్తుతము వెలిగండ్ల మండల ంలోని మొగళ్ళూరు గుండా సి.యస్.పురం సర్వీసులు మినహా పై సర్వీసులు అన్ని రద్దు చేసి వెదుళ్ళచెరువు, గుడిపాటిపల్లి, పూలికుంట్ల మొదలగు అన్ని గ్రామాలకు ఒకే బస్సును నడిపిస్తుండడంతో మండ లంలోని ప్రజలు ప్రైవేటు వాహనాలలో ప్రయాణం కొనసా గిం చేవారు. వెలిగండ్ల మండల ప్రజల సౌకర్యార్థం గతం లో నడిపిస్తున్న సర్వీసులను కనిగిరి నుండి వెదుళ్ళచెరువు, గుడిపాటిపల్లి పునరుద్దరించాలని, సి.యస్.పురం సర్వీ సులలో ఒక సర్వీసును వయా వెలిగండ్ల గుండా నడిపించా లని, కొత్తగా మార్కాపురం జిల్లా కేంద్రంగా ఏర్పడిన కారణంగా కనిగిరి నుండి వయా వెలిగండ్ల మార్కాపురం ఒక సర్వీసును నడిపించాలని శ్యామల కాశిరెడ్డి అన్నారు.

## అంబటి క్షమాపణ చెప్పు: ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్



పామూరు, మేజర్‌న్యూస్: వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాం బాబు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుని ఉద్దేశించి చేసిన అసభ్య, దిగజారుడు వ్యాఖ్యలు సభ్య సమాజాన్ని సిగ్గుతో తలదించుకునేలా చేశాయని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. మంత్రి హోదాలో పనిచేసిన వ్యక్తి నోట నుంచి ఉచ్చరించడానికి కూడా వీలు లేని బూతులు రావడం వ్యక్తిగత అహంకారానికి కాదు అది మొత్తం వైసీపీ రాజకీయ సంస్కృతికి అద్దం అన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు ఉండొచ్చు గానీ అసభ్య పదజాలం వినియోగిం చడం అనాగరికతకు పరాకాష్ట అని స్పష్టం చేశారు. ఇదే వైసీపీ నైజానికి నిదర్శనంగా గతం లో పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా చంద్ర బాబును కాల్చాలి మూడేళ్లలో చంద్రబాబు ఎగిరి పోతాడు అంటూ నోటికొచ్చినట్టు మాట్లాడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా వైసీపీ డీఎన్ఏనే అంత అని యారవ రమా శ్రీనివాస్ అన్నారు. ఇటీవల టీటీడీ శ్రీవారి ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం జరిగిందని సిట్ స్పష్టంగా నిర్ధారించిన అంశం బయటపడటంతో ఆ నిజాలను పక్కదారి పట్టిం చేందుకే ప్రజల దృష్టిని మళ్లించేందుకే అంబటి రాంబాబు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశా రన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘా తం కలిగించేలా రాజకీయ అలజడులు సృష్టిం చేలా వైసీపీ కావాలనే కుట్రలు పన్నుతోందన్నారు.



## జడ్పిటిసికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్ జన్మదిన వేడుకలను ఆదివారం పూణే నగరంలో మండలానికి చెం దిన పలువురు నాయకులు అభిమానుల ఆనందోత్సాహాల మధ్య నల్లమడు గులకు చెందిన సూరిపోగు ఆంథోనీ(సర్పంచ్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కేక్ కటింగ్ చేసి అనంతరం ఒక రికొకరు పంచుకుని పలువురికి పంచిపెట్టి మేకల శ్రీనివాసులు యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం ఆపరేటర్ల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో స్వచ్ఛ రథం ఆపరేటర్ల ఎంపిక కోసం ఈనెల 7వ తేదీ లోపు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ బి.సురేష్ బాబు ఆదివారం తెలిపారు. స్వచ్ఛ రథం ఆపరే టర్లకు దరఖాస్తులు చేయదలచిన అభ్యర్థులు 3 ఏళ్ళు పొడి చెత్త స్క్రాప్ నిర్వహణ అనుభవం, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి. దరఖాస్తు దారులు ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, 10వేల రూపాయల డిమాండ్ డ్రాఫ్ట్ దరఖాస్తు జత చేసి ఎంపీడీఓకి అందజేయాలి. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు.

# గ్రామాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### రూ.33.50 లక్షలతో భవిత స్కూలుకు ఎమ్మెల్యే శంకుస్థాపన

### బోడవాడలో రూ.40 లక్షలతో సిసి రోడ్లు ప్రారంభోత్సవం



పర్చూరు, మేజర్‌న్యూస్: గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశేష కృషి చేస్తున్నారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం పర్చూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. పర్చూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం భవిత స్కూలుకు శంకుస్థాపన చేశారు. పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రిక్షాలను అందజేశారు. బోడవాడలో జరిగిన కార్యక్రమంలో బోడవాడ మందగుంట చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. పర్చూరు మండలం కేంద్రంలో భవిత ప్రత్యేక పాఠశాల భవన నిర్మాణానికి రూ. 33.50 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే ఏలూరి శంకుస్థాపన చేశారు. తొలుత పర్చూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులకు ట్రై రిక్షాబండ్లను ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా పంపిణీ చేశారు. 19 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 13 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. బోడవాడలో రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత కాకుల సుబ్బారావు, ముఖ్య అతిథులు మాజీ రెవెన్యూ అధికారి, మేక రవీంద్రబాబు, గంట శ్రీనివాసరావు, మేక రవీంద్రబాబు, కూనంనేని బాపూజీ, సత్యనారాయణ, కోట రవి చంద్, ముప్పాళ్ళ నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజు వెంకట్రావు షేక్ శంషుద్దీన్, కోడూరు శేష బ్రహ్మాచారి, సాంబశివరావు, శివనాగేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి సీఎం ప్రాధాన్యత: ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 13 వేల పంచాయతీల్లో ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఆదివారం అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపంలో గో ఆధారిత సహజ వ్యవసాయంపై నిర్వహించిన రైతు సదస్సులో ఎమ్మెల్యే ఏలూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో విశేష కృషి చేసిన 108 మంది ఆదర్శ రైతులకు పురస్కారాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా అవసరాల కోసం అధిక దిగుబడుల పేరుతో భూమిని దోపిడీ చేస్తున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రకృతిని ప్రేమించే విధంగా వ్యవసాయం చేయాలనే ఆలోచనతో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో తొలి అడుగు, చివరి అడుగు వేసిన వ్యక్తి విజయకుమార్ అని ప్రశంసించారు. మాజీ ఐఏఎస్ విజయకుమార్ మాట్లాడుతూ వ్యవసాయం ప్రమాదకర స్థాయికి చేరిందని ఆందోళన వ్యక్తం చేశారు. హద్దులు దాటి చేసిన వ్యవసాయం భూమిని దెబ్బతీసిందని,ఇకనైనా మానవాళిని కాపాడాలంటే ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాల్సిందేనని పిలుపునిచ్చారు. సదస్సుకు ముందుగా ఎమ్మెల్యే ఏలూరి ఏపిసిఎన్‌ఎఫ్ (ప్రకృతి వ్యవసాయం) ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. అలాగే హెర్బల్ స్టాల్‌ను సందర్శించి అక్కడి ఉత్పత్తులపై ఎమ్మెల్యే ఏలూరి ఆసక్తి కనబరిచారు.

# ప్రకాశం.. 57 ఏళ్ల ప్రస్థానం

### ఆంధ్రకేసరి ఆశయాలకు చిరునామా

### నేడు ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవం



**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ఆంధ్రప్రదేశ్ భౌగోళిక పటంలో ఒక ప్రత్యేక గుర్తింపుతో నిలిచిన జిల్లా ప్రకాశం. ఆ పేరు వినగానే ముందుగా గుర్తుకు వచ్చేది ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. స్వాతంత్ర్య సమరంలో ఉక్కు సంకల్పంతో పోరాడిన ఆ మహానేత జ్ఞాపకార్థంగా ఏర్పడిన జిల్లానే ప్రకాశం జిల్లా. 1970 ఫిబ్రవరి 2 చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన రోజు. గుంటూరు జిల్లా ఉత్తర భాగం, నెల్లూరు జిల్లా దక్షిణ ప్రాంతం, కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాల నుంచి కొన్ని మండలాలను విడదీసి, కొత్త జిల్లాగా ప్రకాశం జిల్లాను అధికారికంగా ఆవిర్భవింపజేశారు. పరిపాలనా అవసరాలే కాదు.. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు దగ్గరగా ఉండాలన్న సంకల్పమే ఈ జిల్లాకు జన్మనిచ్చింది. ఈ జిల్లాకు కేంద్ర బిందువుగా నిలిచింది ఒంగోలు. వాణిజ్యం, సంస్కృతి, పరిపాలనకు కేంద్రమైన ఒంగోలు పట్టణం కాలక్రమేణా జిల్లాకు హృదయంగా మారింది. ఇక్కడి ప్రజల జీవనశైలి, సంస్కృతి, పోరాట చరిత్ర కలిసే ప్రకాశం జిల్లాను ప్రత్యేకంగా నిలబెడతాయి. ప్రకాశం జిల్లా పేరు పెట్టడ మే కాదు.. ఆ పేరుకు తగినట్టుగానే ఈనేల తన ప్రత్యేకతలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది.

ఒంగోలు జాతి గిత్తలు.. బలం, సహనానికి ప్రతీకలుగా ప్రపంచ వ్యాప్తంగా పేరు గడించాయి. చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమలు భారతదేశ ఖనిజ సంపదలో ప్రకాశం జిల్లాకు ప్రత్యేక స్థానాన్ని కల్పించాయి. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 2న జిల్లా అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ. 2025 ఫిబ్రవరి 2న జిల్లా అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఒంగోలులోని టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించనున్నారు. ఆ మహానేత ఆశయాలను స్మరించుకుంటూ, జిల్లాభివృద్ధికి మరింత కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. చరిత్రకు గౌరవం ఇస్తూ వర్తమానాన్ని నిర్మించుకుంటూడ భవిష్యత్తుపై ఆశలతో ముందుకెళ్తున్న జిల్లా ప్రకాశం. ఆంధ్రకేసరి పేరు మోసుకుంటూ, ప్రజల అభివృద్ధే లక్ష్యంగా సాగుతూ మరింత వెలుగులమయం కావాలని ప్రతిఒక్కరూ కోరుకుంటున్నారు.



# గొల్లపాలెం సమగ్రాభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే ఏలూరి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు శివారు గొల్లపాలెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన రచ్చబండలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని, అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలో రూ. 36 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే ఏలూరి శంకుస్థాపన చేశారు. గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు,నాయుడు హనుమంతరావు, పాలేరు రామకృష్ణ, వసంత శ్రీనివాసరావు , సుబ్బారావు, చంద్ర శేఖర్ , రవిచంద్ర ,వెంకటేశ్వర్లు , మార్క్ ,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపిలోకి వైసిపి కుటుంబాలు

### శివరాయునిపేటకు చెందిన 15 కుటుంబాలు టిడిపి తీర్థం

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి డాక్టర్ స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం మంత్రి డాక్టర్ స్వామి సమక్షంలో మర్రిపూడి మండలం కాకర్ల గ్రామపంచాయతీలోని శివరాయునిపేటకు చెందిన 15 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. మంత్రి స్వామి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం సీఎం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన కొవ్వూరి పెద్ద పుల్లయ్య, కొవ్వూరి చిన్న పుల్లయ్య, కొవ్వూరి వెంకటయ్య, కొవ్వూరి కోటేశ్వరరావు, కొవ్వూరి వరాల నాయుడు, గంగిశెట్టి శ్రీను, గంగిశెట్టి పెద్ద గురుస్వామి, గంగిశెట్టి చిన్న గురుస్వామి, గంగిశెట్టి కిరణ్, గంగిశెట్టి తిరుపతి నాయుడు, గంగిశెట్టి నరసింహారావు, ముకుంద ఏడుకొండలు, ముకుంద తిరుపతి స్వామి, ముకుంద రవి, చనికల బ్రహ్మయ్యలు ఉన్నారు. టీడీపీ నాయకులు నల్లగొండ కాసయ్య, వేమారెడ్డి రామిరెడ్డి, శివ నారాయణ (సర్పంచ్), బ్రహ్మయ్య (గ్రామ పార్టీ అధ్యక్షుడు), గంగిశెట్టి శ్రీనివాసరావు, ముకుంద రామయ్య, దాసరి బంగారయ్య ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు.

# 108 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



పంగులూరు, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితులను ఆదుకోవడం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చేయూతనందిస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు మండలంలోని ముప్పవరం క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. 108 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, ఎల్‌వోసిలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూటమీ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్, నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, బత్తుల వెంకట్రావు, ఓబుల్ రెడ్డి, గొట్టిపాటి కాజా స్వామి, వలపర్ల సుబ్బారావు, అమర్తలూరి చిన్న, అల్లం నేని బ్రహ్మానంద స్వామి, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, యెనికపాటి కృష్ణమోహన్, గుడిబండ్ల చిన్న ఆదిరెడ్డి, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# గ్రూప్ -1 ఫలితాల్లో సాంఘిక సంక్షేమశాఖ అధికారిణిగా ఎంపికైన బేతాల శృతి

### అభినందనలు తెలిపిన మంత్రి డాక్టర్ స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్ : గ్రూప్ -1 ఫలితాల్లో సాంఘిక సంక్షేమశాఖ అధికారినిగా ఎంపికైన ప్రకాశం జిల్లా కొత్తపట్నం గ్రామానికి చెందిన బేతాల శృతిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయం అభినందించారు. గ్రూప్ -1 ఫలితాల్లో విజయం సాధించిన సాధారణ జర్నలిస్టు బేతాల శ్రీనివాస రావు కుమార్తె శృతి ఆదివారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి డిఎస్ బీవీ స్వామి మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా శృతిని మంత్రి అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం అభినందనీయమన్నారు. శృతి అకుంఠిత దీక్ష, కృషి, పట్టుదల వల్లే విజయం విజయం సాధించిందని మంత్రి అన్నారు. శృతి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఆకాంక్షించారు.

# చట్టాలను గురించి ప్రజలకు తెలియజేయండి: ఆర్‌బిఐ అధ్యక్షులు ప్రత్తిపాటి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో ఎఫ్ ఆర్టీఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జిల్లా అధ్యక్షులు ఎం. అమృతరాజు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో జాతీయ వ్యవస్థాపకులు ప్రత్తిపాటి చంద్రమోహన్ మాట్లాడుతూ కెలండర్ లో పేర్కొన్న ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ లోకాయుక్త చట్టాలను ప్రజలకు తెలియ జేయాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ వ్యవస్థపాక అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. జిల్లాలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను వివరించారు. వచ్చే నెలలో ఎన్ జి ఓ హోమ్ లో జిల్లా మహాసభ జరుగుతుందని వండలాదిగా



కార్యకర్తలు, జిల్లా ముఖ్య అధికారులు, పాలకులు పాల్గొంటారని తెలిపారు. ఎఫ్ ఆర్టీఐ నీతి నిజాయితీ గా ఉంటూ ప్రజలను చైతన్యం చేస్తుందని చెప్పారు. కొంత మంది ఆర్టీఐ లు పెట్టి అక్రమంగా లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తు న్నారని అలాంటి వారిని కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నత అధికారులను కోరుతున్నామని చెప్పారు. అలాగే ఆర్టీఐ లకు సమాధానం ఇవ్వని పి ఐ ఓ లపై చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే ఆర్టీఐ మంచిగా ప్రజలు వినియోగించుకోగలరు అన్నారు. అనంతరం చట్టాలతో కూడిన జిల్లా కెలెండర్ ను ప్రత్తిపాటి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరకొండ రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. బ్రాహ్మరెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ కొమరోలు అమృత, జిల్లా కార్యదర్శి బడుగు కిషోర్,నియజక కార్యదర్శి తోట సుధీర్, బాపట్ల పట్టణ అధ్యక్షులు కాకి హేబెల్, కొమరోలు శ్రీను,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## బుడే సాహెబ్ మృతదేహానికి నివాళులుర్పించిన బీఆర్కే

నిజాంపట్నం ,మేజర్ న్యూస్: నిజాంపట్నం గ్రామానికి చెందిన షేక్ బుడే సాహెబ్ (90) గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం నిజాంపట్నంలోని తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుడే సాహెబ్ మంచి సీనియర్ తాఫీ మేస్త్రి 50 సంవత్సరాల నుండి వృత్తిపరంగా నిజాంపట్నంలో ఎన్నో మోడల్ గృహాలను మరియు షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మించిన మంచి పేరు తెచ్చుకుని నైపుణ్యత కలిగిన మేస్త్రి అన్నారు. ఈయన క్రింద ఎంతో మంది యువకులు పని చేసి వారు కూడా పెద్దపెద్ద తాపీ మేస్త్రిలు అయ్యారన్నారు. బుడే సాహెబ్ కొన్ని వందల మందికి పని కల్పించిన మంచి మనిషిని అని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా దేవుని కోరుకుంటున్నాను అంటూ నివాళులర్పించారు. మరియు నిజాంపట్నం తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పార్క్ మేస్త్రి, సెక్రెటరీ దుబాయ్ శ్రీను మేస్త్రి, సర్దార్ మేస్త్రి హరీష్ భాషా మేస్త్రి, రాంబాబు, తోటి తాఫీ మేస్త్రీలు, వర్కర్లు నివాళులర్పించారు.



## అంబటి అసభ్య వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలి: బీజేపీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశించి అంబటి రాంబాబు అనుచితంగా, అవమానకరంగా మాట్లాడిన తీరును లక్ష్మీ నారాయణ తీవ్రంగా ఖండించారు. ఒక ప్రజాప్రతినిధిగా మంత్రిగా చేసిన వ్యక్తి ఇలాంటి పదజాలం వాడటం అత్యంత సిగ్గుచేటు అని ఆ మాటలు వారి దిగజారుడుతనానికి నిదర్శనం అని అన్నారు. అంబటి రాంబాబు ఉపయోగించిన అసభ్య పదజాలంపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి భాష మళ్లీ ఎవరూ ఉపయోగించకుండా ఉండేలా చట్టపరంగా గట్టిగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బాపట్ల మండల అధ్యక్షులు నక్కా పేరి రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అడపాల రామ రాజు, బీజేపీ మండల మాజీ అధ్యక్షులు సూర్యనారాయణ, శ్యామ్ దాస్, ఏడుకొండల రెడ్డి ఇతర బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శనగలో ఎండు తెగులు నివారణ చర్యలు చేపట్టండి



ఇంకొల్లు, మేజర్‌న్యూస్:ఇంకొల్లులో మండల వ్యవసాయాధికారిణి ఎన్.మేరమ్మ శనగ పంట పొలాలను పరిశీలించారు. శనగలో ఎండు తెగులు గురించి రైతులకి వివరించారు. శనగ పైరు వేయదలుచుకున్న రైతులు ముందుగా వేసవికాలంలో భూసార పరీక్షలు చేయించుకొని చౌడులేని భూములలో మాత్రమే శనగపైరుని సాగు చేయాలని సూచించారు. ఆరోగ్యవంతమైన శనగ పైరు నుండి విత్తనాలను సేకరించుకోవాలని తెలిపారు. ఎక్కువగా ఎండు తెగులు ఆశించే పొలాలలో తరువాత సీజన్లో శనగ వేయవద్దని దానికి బదులుగా మొక్కజొన్న లేదా జొన్న లేదా సజ్జ వంటి పైర్లతో పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. ఎండు తెగులు నివారణ కొరకు భూమి శుద్ధి చేసుకునేందుకు నాలుగు కేజీల ట్రైకోడెర్మా విరిడి ని 90 కేజీల పశువుల ఎరువు మరియు 10 కేజీల వేప చెక్క ఈ మూడింటిని బాగా కలుపుకొని నీడలో పెట్టి గోనె పట్టలు కప్పి పది నుండి 15 రోజులు ఉదయం సాయంత్రం నీరు చిలకరిస్తూ ఉన్నట్లయితే 15 రోజుల తర్వాత నీలి ఆకుపచ్చ నాచు ట్రైకోడెర్మా విరిడి శిలీంద్రము అభివృద్ధి చెందుతుందని దీనిని ఒక ఎకరం పొలంలో వేసుకుని నట్లయితే క్రమంగా ఎండు తెగులు తగ్గుతుందని తెలిపారు. ఒక కేజీ విత్తనానికి 10 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి కలుపుకొని విత్తన శుద్ధి చేసుకున్నట్లయితే ఎండు తెగులును అధిగమించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మౌన, వనజ, అలెగ్జాండర్ గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు కరి రమేష్ బాబు, హనుమయ్య చౌదరి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఆదుకున్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈకో హౌస్ నందు ఊపిరితిత్తులు అనారోగ్య సమస్యపై ఇబ్బందులకు గురి అవుతున్న సీనియర్ ఇంటర్ విద్యార్థిని తిరుమల శెట్టి. మోహన శ్రీలక్ష్మికి వైద్య ఖర్చుల నిమిత్తం 13 వేల రూపాయల నగదును వారి కుటుంబానికి ఆదివారం అందించారు. మానవత సంస్థ చైర్మన్ డాక్టర్ బి. శరత్ బోస్ మోహన శ్రీలక్ష్మి ఆరోగ్య పత్రాలను పరిశీలించిన పిదప వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని మానవతా సంస్థ తరపున సహాయం చేసినామని తెలిపినారు. సంస్థ అధ్యక్షులు పంగులూరి హరిప్రసాద్ మాట్లాడుతూ మానవతా సంస్థ తరుపున విద్య, వైద్య అవసరాలను గుర్తించి సహకారం అందిస్తున్నామని అన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల సరస్వతీ మెమోరియల్ బాలికల కళాశాల నందు మొదటి సంవత్సరం ఇంటర్లో రెండో ర్యాంకు సంపాదించి, రెండవ సంవత్సరం ఇంటర్ చదువుతున్న సందర్భంలో ఊపిరి తిత్తుల సమస్య వలన ఇబ్బందులకు గురి అవుతున్న విషయం సంస్థ సభ్యులు పూర్తిగా తెలుసుకొని, ఉమ్మడిగా ఆదుకున్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ వంకాయలపాటి హరిబాబు, వైస్ చైర్మన్ జి. శాంతారామ్, ఉపాధ్యక్షులు అల్లాడి రవికుమార్, జాయింట్ సెక్రెటరీ ఎం.సూరిబాబు, ఎన్విరాన్మెంట్ వింగ్స్ సెక్రెట టరీ వి.జోత్స్న, రిటైర్డ్ సీనియర్ ప్రధానోపాధ్యాయిని షేక్.హస్మతార, సంస్థ ఆత్మీయ సహకార సెక్రటరీ కరణం. రవీంద్రబాబు, సభ్యులు నూతలపాటి వాసుదేవరావు, శంకర్రావు, వైద్య సహాయం పొందిన విద్యార్థిని తండ్రి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి మండల గ్రామ కమిటీల సమావేశం



కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలో ఆదివారం వైఎస్ఆర్సిపి జిల్లా జనరల్ సెక్రెటరీ యార్లగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు జువ్వ శివరాం ప్రసాద్ అధ్యక్షతన కారంచేడు మండల వైఎస్ఆర్సిపి మండల గ్రామ కమిటీల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్చూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి గాదే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల గ్రామస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కష్టపడి పని చేసే వారికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని అన్నారు. అనంతరం పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు వివిధ అంశాలపై తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో కారంచేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు యార్లగడ్డ పాపారావు, కోటయ్య ,సందీప్, జేష్ట ఆంజనేయులు, హరి కొర్రపాటి అనిల్, బట్టు అనిల్ కుమార్ , చల్లా సుబ్బారెడ్డి, దేవి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, నాగేశ్వరరావు దండా చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## భద్రావతి సమేత భావన ఋషి స్వామి కల్యాణం

భట్టిప్రోలు మేజర్‌న్యూస్: అద్దేపల్లి భట్టిప్రోలు పద్మశాలీయ బహూత్తమ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ భద్రావతి సమేత భావనా ఋషి స్వామి వార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ పూజలో కొన్నిపాటి శ్రీనివాస్..శివ నాగలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. అనంతరం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో కొర్నిపాటి లోకానంద్, కాగిత ఆంజనేయులు, కౌతరపు లీలా మహేశ్వర రావు,హేమ కుమార్,నాగరాజు,శ్రీనివాసరావు, చంద్రశేఖర రావు,సత్యనారాయణ, భాస్కరరావు,వంగర వీరాంజనేయులు,జంజనం కేదార్, కౌతరపు పార్థసారథి, కొన్నిపాటి వీర మోహన రావు,పద్మశాలి సంఘ సభ్యులు,మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇంకొల్లులో గంగానమ్మ విగ్రహం ఏర్పాటు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు నాగుల చెరువు కట్టపై నూతనంగా గంగానమ్మ విగ్రహమును ఏర్పాటు చేశారు. ఈ విగ్రహంకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా పొంగళ్ళు పెట్టారు. సమీపంలోని వేప చెట్టు వద్ద మహిళలు ఉదయం నుండి పూజలు నిర్వహించారు. గంగానమ్మ విగ్రహము ఎన్నో సంవత్సరాలుగా నాగుల చెరువులో ఉన్నట్లు పెద్దలు చెబుతున్నారు. ఇటీవల చెరువు పూడిక తీస్తున్న సమయంలో ఈ విగ్రహము బయటపడింది. దీంతో గ్రామస్తులు విగ్రహమును కట్టపై ఉంచి యధావిధిగా పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పూజారి ఇంకొల్లు సాంబశివరావు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## సీఎంపై అంబటి అనుచిత వ్యాఖ్యలు హేయం

**- వలపర్ల సుబ్బారావు**



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అంబటి వ్యాఖ్యలు, వైకాపా నేతల భాష సమాజం తలదించుకునేలా ఉందని అద్దంకి నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు అన్నారు.. దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని అలాంటి వ్యక్తి పై అసభ్యకర వ్యాఖ్యలు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. అధికారం కోల్పోయిన ఆవేశంలో ప్రజా తీర్పును అగౌరవపరుస్తూ మాట్లాడడం ఆయన సంస్కరహీనతకు నిదర్శనమని అన్నారు. రాజకీయ విమర్శలు హద్దుల్లో ఉండాలని వ్యక్తిగత దూషణలు ప్రజాస్వామ్యానికి ప్రమాదమని తెలిపారు. గతంలో ఇదే తీరుతో వైసీపీ ఘోర పరాజయం పాలైందని గుర్తుచేశారు. అంబటి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## వికసిత్ భారత్‌కు దిక్సూచి బడ్జెట్: యార్లగడ్డ

బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ దేశ ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసే విధంగా రూపకల్పన చేయబడిందని బీజేపీ బాపట్ల జిల్లా మాజీ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ తెలిపారు. వరుసగా 9సార్లు కేంద్ర బడ్జెట్ ప్రవేశపె ట్టిన ఘనత ఆమెకు దక్కుతుందని అన్నారు. రైతులు, యువత, మహిళలు, పేదలు మధ్యతరగతి ప్రజల సంక్షే మాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని బడ్జెట్ రూపొం దించబడిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, పరిశ్రమల ప్రోత్సాహం, సామాజిక సంక్షేమ పథకాల అమలుకు ఈ బడ్జెట్ బలమైన పునాది వేస్తుందని ఆయన వివరించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనకు ఈ బడ్జెట్ కీలకంగా నిలుస్తుందని అన్నారు.

# హైదరాబాద్ నుంచి అమరావతికి మరో గ్రంథాలయ బస్సుయాత్ర



అద్దంకి, మేజర్‌న్యూస్ : మరో గ్రంథాల ఉద్యమం లో భాగంగా ఆదివారం ఉదయం హైదరాబాదు లోని అఫ్జల్ గంజ్ లో గల రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం క్యాంపస్ లో హైదరాబాద్ టు అమరావతి బస్సు యాత్ర తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ డాక్టర్ రియాజ్ జెండా ఊపి బస్సుయాత్రను ప్రారంభించినారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఉద్యమ బాధ్యులను రియాజ్ సన్మానించినారు . అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ ఆర్ట్స్ క్యాంపస్ లో పలువురు గ్రంథాలయ ఉద్యమ సారాంశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఈనాడు చీఫ్ ఎడిటర్, జర్నలిజం స్కూల్ ప్రిన్సిపాల్ ఎం నాగేశ్వరరావు జయహో పుస్తకమును ఆవిష్కరించి... తొలి ప్రతిని పుస్తక ముద్రణకు ఆర్థిక సహకారం అందించిన ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఉద్యమ సభ్యులు మన్నం త్రిమూర్తులు కు తొలి ప్రతిని అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ క్యాంపస్ ప్రిన్సిపాల్, కాసిం మాట్లాడుతూ టెక్నాలజీలో ముందుకు వెళుతున్న నేటి రోజుల్లో తెలుగు భాషను, పుస్తకపఠన ఆవశ్యకతను, విలువలను కాపాడేందుకు ప్రజలను ముఖ్యంగా యువతను తిరిగి గ్రంథ పఠనశీ వైపు మళ్ళించేందుకు ఈ మరో గ్రంథాల ఉద్యమం ఉపయోగపడు తుందని అందులో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని.. ప్రతి గ్రామంలో పట్టణం లో ఉన్న గ్రంథాలయాలను అభివృద్ధి పరచు కోవాలని, లేని చోట నూతన గ్రంథా లయాలను ఏర్పరుచుకోవాలని అందుకు సమిష్టి కృషితో ముందుకు వెళదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మరో గ్రంథాలయ ఉద్యమ నాయకులు మంచి కంటి వెంకటేశ్వర రెడ్డి, కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, నేషనల్ బుక్ ఫెయిర్ ప్రెసిడెంట్ యాకోబు, కందుకూరు రాము, కాసుల రవికుమార్, శోభారాణి,కోరేటి అశోక్, బండారు విజయ, కాంతి, గిరిజ.. మొదలవారు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో పార్వతి అమ్మవారి పుట్టినరోజు వేడుక

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మాఘ పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రమైన భట్టిప్రోలులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ప్రతిష్ఠించబడిన శ్రీ పార్వతి అమ్మవారి జన్మదిన పర్వ సందర్భంగా అమ్మవారికి సహస్రనామ పూజా కార్యక్రమం నిర్వహించారు. మహిళలు,బిందె తీర్థం,అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. ఉదయం



బిందె తీర్థంతో పురవీధులలో మహిళలు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమాలను దేవస్థానం కమిటీ అధ్యక్షులు తూ నుగుంట్ల సాయిబాబా మరియు కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## టూవీలర్స్ తనిఖీ చేసిన ఎస్ఐ




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఎస్పి ఆదేశాలతో పట్టణ టౌన్ సిఐ రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం గడియార స్తంభం దగ్గర ద్విచక్ర వాహనాలు తనిఖీలు నిర్వహించడం జరిగింది ఈ తనిఖీలను బాపట్ల టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సుమన్,సిబ్బంది పాల్గొన్నారు. ద్విచక్ర వాహనాల మీద ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని వాహనాలకు సంబంధించిన పత్రములు తమ వెంటే ఉంచుకోవాలని తెలిపారు. తగిన పత్రాలు లేని వాహనాలకి జరిమానా విధించడం జరిగింది.




## అంబటిపై చర్యలు తీసుకోవాలని ఎస్పైకు వినతి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్య మంత్రి చంద్రబాబుపై అసభ్య పదజాలంతో దూషించినందున చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని టిడిపి కార్యకర్తలు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం చదలవాడ చంద్రశేఖర్ మాట్లాడుతూ వైకాపా నాయకులు ఇష్టం వచ్చినట్లు ముఖ్యమంత్రితోపాటు టిడిపి నాయకులను దుర్భాషలాడితే వారికి తగిన బుద్ధి చెప్పడానికి టిడిపి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గతంలో వైకాపా నాయకులు టిడిపి నాయకులు పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడి ఈరోజు ఏమయ్యారో అందరికి తెలిసిన విషయమేనని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి, తన అనుచరులు ఎవరైనా అసభ్యకరంగా నోటికి వచ్చినట్టు మాట్లాడితే ఇళ్లకు వచ్చి వారికి తగిన శాస్తి చేస్తామని వైకాపా నాయకులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కామని నాగ శ్రీను, ఉమామహేశ్వరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేటపాలెంలో అనుమానాస్పద మృతి



వేటపాలెం మేజర్‌న్యూస్ : వేటపాలెం బాలాజీ కూరగాయల మార్కెట్ సమీపంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే, వేటపాలెం మండలం వేటపాలెం గ్రామానికి చెందిన ఆత్మకూరి మధు (సుమారు 45) సమీపంలోని మద్యం దుకాణంలో మద్యం సేవించిన అనంతరం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాన్ని పరిశీలించగా, కుమారుడు "ఇతను మా నాన్నే" అంటూ గుర్తించారు. అనంతరం స్థానికుల సమాచారం తో వేటపాలెం పోలీసులకు సమాచారం అంది ంచారు. సమాచారం అందుకున్న వెంటనే వేట పాలెం ఎస్సై జనార్ధన్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



## 11వవార్డులో సమస్యల పరిష్కారానికి చర్యలు

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో వీధి దీపాలు, తాగునీటి సమస్యలపై ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రజలు సమస్యలను పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్‌కు తెలియజేశారు. అనంతరం కమిషనర్ తో కలిసి వార్డు లో ప్రత్యక్షంగా సందర్శించి సమస్యలను పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, వార్డు అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, క్లస్టర్ ఇంచార్జీ బుల్లా బాల బాబు, బూత్ ఇంచార్జులు షేక్ ఖాదర్ వాలి, లాల్‌బాషా, బాలకృష్ణ, షేక్ చిన్న ఖాసీం పీరా, నాగ పాతూరు, నరేష్ ముత్యాల, మార్కెట్ యార్డు డైరెక్టర్ జయంపు సాలెమ్మా, వార్డు కేఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించిన జనసేన



బాపట్ల, మేజర్‌న్యూస్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను జనసేన పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బాపట్ల పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు మండిపడ్డారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకుడు విస్సకోట సురేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి పేరం గరుడాచలం నాయుడు, తురుసత్రం ఛైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి ముఖ్యంగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విస్సకోట సురేష్ మాట్లాడుతూ, నిన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత అనుచితమైనవని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో హుందాగా మాట్లాడాల్సిన అవసరం ఉందని సూచించారు. గతంలో ఇదే తరహా వ్యాఖ్యలు, అవినయపు రాజకీయాల వల్లే ఆ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పారని, అందుకే గత ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకే పరిమితమయ్యారని గుర్తు చేశారు. ఇప్పటికైనా అంబటి రాంబాబు తన మాటల పద్ధతి మార్చుకోవాలని, లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం గుం టుపల్లి తులసి కుమారి మాట్లాడుతూ, అంబటి రాంబాబు నోటికి వచ్చినట్లుగా మాట్లాడటం రాజకీయాలకు మంచిది కాదని విమర్శించారు.



## అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు కృషి: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని ఒంగోలు బస్టాండ్‌లో గల బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఏ ఒక్కరి వాడు కాదని అందరి వాడన్నారు. అంబేద్కర్ జయంతి అప్పుడల్లా కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని చెప్తున్నారే కానీ నేటి వరకు ఏర్పాటు చేయలేదన్నారు. వచ్చే జయంతి నాటికి టిడిపి నాయకులు ,దాతలు అందరి సహకారంతో కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్, పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, కోట సురేష్, షరీఫ్, బుల్లా బాలబాబు, జక్రయ్య, వై.శ్రీను తదితరులు ఉన్నారు.

## అంబటి వ్యాఖ్యలు హేయం: ఎస్‌టీఆర్



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: స్థానిక మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంబటి రాంబాబు మన జాతీయ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లిని అనరాని మాటలు అనటం దేహమైన చర్యని మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. అంబటి రాంబాబు రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు అనేటువంటి సహజమని కానీ జగన్ మెప్పు కొరకు రాజకీయ మెప్పు కొరకు నోటికి వచ్చినట్టు వాగితే జైలుకు వెళ్లి సానుభూతితో ఓట్లు వేయించుకోవాలని లక్ష్యంతో మర్యాద లేని మాటలు మాట్లాడటం తగదని ఇప్పటికే 11 సీట్లకు పరిమితం చేసిన ప్రజలు రాబోయే బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని అలాగే తెలుగుదేశం పార్టీ కుటుంబం తలుచుకుంటే నిన్ను నీ పార్టీని బజారు ఈడుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య, మండల కార్యదర్శి మాలపాటి తిరుపతిరెడ్డి (సుమిత్ర మెష్), యూనిట్ కన్వీనర్ దేవి రెడ్డి రాజారాం రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అక్షయ్‌కు అండగా బీసీ, శాలివాహన సంక్షేమ సంఘాలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో ఇటీవల ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడి చికిత్స పొందు తున్న బాలుడు అక్షయ్‌కు బీసీ సంక్షేమ సంఘం, శాలివాహన సంక్షేమ సంఘాలు ఆదివారం ఆపన్న హస్తం అందించాయి. కనిగిరి పట్టణంలోని పాతూ రు ప్రాంతానికి చెందిన కూడూరి శ్రీనివాసులు – లక్ష్మీ ప్రసన్న దంపతుల రెండో కుమారుడు అక్షయ్ ఇంటి మేడపై ఆడు కుంటుండగా ప్రధాన విద్యుత్ తీగలు తగలడంతో ఘోర ప్రమాదానికి గుం య్యాడు. ఈ ప్రమాదంలో బాలుడి రెండు చేతులు తీవ్రంగా కాలిపోవడంతో ఇన్ఫెక్షన్ సోకి భుజం వరకు తొలగించాల్సి వచ్చిన ట్లు కుటుంబ సభ్యులు తెలి పారు. అలాగే కాలు విరగడంతో గుంటూరు లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య చికిత్స కోసం తల్లిదండ్రులు అప్పులు చేసి సుమారు రూ.15 లక్షల వరకు ఖర్చు చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబం సహా యం కోసం స్థానిక సంఘా లను ఆశ్రయించింది. దీనికి స్పందించిన కనిగిరి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం, శాలివాహన సంక్షేమ సంఘాలు దాతల సహకారంతో రూ.1,20,248లు నిధులు సేకరించి డీఎస్పీ కార్యాలయంలో బాలుడి తల్లిదండ్రు లకు అందజేశాయి. ఈ సహాయాన్ని కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ చేతుల మీదుగా అందించారు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఎస్‌కే నాయబ్ రసూల్, ఈర్ల విజయ రామరాజు, కోశాధికారి పట్నం నరసింహం, శాలి వాహన సంఘం అధ్య క్షుడు కొర్రపాటి ఓబులేసు, గౌరవ అధ్యక్షుడు దేవ రాజు గట్టు శివ కాశయ్య, బొప్పరాజు సుబ్బారావు, రజక సంఘం అధ్యక్షుడు ఉప్పలపాటి కొండయ్య, కలికాయి నారాయణ, ఎలవర్తి చిరంజీవి,చిర్లదిన్నె మాధవ, మాలపాటి సంజీవ్, పొట్టేళ్ల మాలకొండ య్య, కోమటిగుంట్ల బాబురావు, చింతలపూడి తిరుపాలు పాల్గొన్నారు.

## అంబటిని కఠినంగా శిక్షించాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సభ్యసమాజం సిగ్గుపడే లా రాష్ట్రాభివృద్ధి ప్రధాత, ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడుపై మాజీమంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు అదేవిధంగా అంబటిని కఠినంగా శిక్షించాలని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, టిడిపి ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి యన్.సి.మాలకొండయ్య, కనీస వేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మండల టిడిపి సీనియర్ నాయకుడు మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఒకప్రక టనలో టిడిపి నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసిపికి రాష్ట్రప్రజలు 11సీట్లు ఇచ్చి తగినబుద్ధి చెప్పినా మార్పురాలేదని గత అయిదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వపాలనలో అవినీతి, కుంభకోణాలు, దోపిడీని కప్పిపుచ్చుకునేందుకే వైసీపీ నేతలు విజనరీ నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అసభ్య పదజాలం తో మాట్లాడుతున్నారని వైసీపీనేతలు ఇప్పటికైనా తగినబుద్ధి తెచ్చుకుని కూటమి ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలని మాజీమంత్రిగా అత్యంత పరుషపదజాలం ఉపయోగించిన అంబటిరాంబాబును కఠినంగా శిక్షించి వైసిపి అధిష్టానం పెద్దలకు నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన గంగసాని



పామూరు, మేజర్‌న్యూస్: మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి కుమారుడు చురుకైన పాత్రతో పాంథర్స్ జట్టు బెంగళూరులో ఘన విజయాన్ని నమోదు చేసింది. నాగ్‌నస్ ఆధ్వర్యంలోని ఎస్ఎఫ్ఎల్ క్లబ్ నిర్వహించిన క్రికెట్ పోటీల ఫైనల్ మ్యాచ్‌లో పాంథర్స్ జట్టు 30 పరుగుల తేడాతో రాయల్ చాలెంజర్స్ జట్టును ఓడించి విజేతగా నిలిచింది. ఓటమి పాలైన రాయల్ చాలెంజర్స్ జట్టు ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో కీలక దశల్లో గంగసాని హుస్సేన్ రెడ్డి కుమారుడు మైదానంలో చూపిన చురుకైన కదలికలు, జట్టును సమన్వయపరుస్తూ పోషించిన బాధ్యతాయుతమైన పాత్ర పాంథర్స్ విజయానికి ప్రధాన బలంగా నిలిచాయి. యువతలో క్రీడా ప్రతిభతో పాటు నాయకత్వ లక్షణాలు ఎలా వికసిస్తాయో ఆయన ప్రదర్శన స్పష్టంగా చూపించింది. మరోవైపు గంగసాని హుస్సేన్ రెడ్డి కుమారుడు యతీంద్ర రెడ్డి అద్భుతమైన బంతులేయడంతో మూడు కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను పూర్తిగా పాంథర్స్ వైపు తిప్పారు. ఒత్తిడి వేళల్లో వేసిన కట్టుదిట్టమైన బంతులు ప్రత్యర్థి బ్యాటింగ్‌ను కుదేలు చేశాయి. ఈ పోటీల ఫైనల్‌కు ముఖ్య అతిథిగా హాజరైన పామూరు మండల వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి విజేత పాంథర్స్ జట్టుకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోటీ స్ఫూర్తిని పెంపొందిస్తాయని గ్రామీణ స్థాయి నుంచి క్రీడా ప్రతిభ వెలుగులోకి రావడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు.

# గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు బాట వేసిన ఎడ్యుకేషనల్ ఎపిఫనీ




అద్దంకి, మేజర్‌న్యూస్: యం.బి. విజ్ఞానకేం ద్రం–విజయవాడలో జరిగిన ఎడ్యుకేషనల్ ఎపిఫనీ 2026 విజేతలకు నగదు బహుమతుల ప్రధానోత్స వ సభ ఆదివారం జరిగింది. ఈ సభకు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షత వహించారు. విద్య ఒక ఖర్చు కాదుడ సమాజ భవిష్యత్తుకు చేసే గొప్ప పెట్టుబడని ఎడ్యుకేషనల్ ఎపిఫనీ కన్వీనర్ పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అన్నారు. గ్రామీణ పిల్లల కలలను నిజం చేయాలనే సంకల్పంతో ప్రారంభమైన ఎడ్యుకేషనల్ ఎపిఫనీ ఈ రోజు ఒక ఉద్యమంలా విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సంస్థ అధ్యక్షులు డా. టి. వెంకటరావు మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభకు కొదవలేదని, అవకాశం లేకపోవడమే ప్రధాన సమస్యనన్నారు. అలాంటి ప్రతిభావంతులను వెలికి తీసేందుకు ఎడ్యుకేషనల్ ఎపిఫనీ వేదికగా మారిందని తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం, తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని వివరించారు. సంస్థ కార్యదర్శి దిడ్లా స్వామి మాట్లాడుతూ ఎడ్యుకేషనల్ ఎపిఫనీ విజయాలకు కారణం సభ్యుల నిబద్ధత, వదాన్యుల సహకారమేనన్నారు. జీతాల కోసం కాదు, జీవితాల కోసం పని చేసే సంస్థగా ఇది నిలిచిందని చెప్పారు. పారదర్శకత, నిష్పక్షపాత పరీక్షా విధానం వల్లే తల్లిదండ్రుల నమ్మకం సంపాదించగలిగామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఎన్‌టీయూకే (కాకినాడ) ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ విద్య, పరిశోధన, మౌలిక వసతుల అభివృద్ధి సమన్వయంతోనే దేశ ప్రగతి సాధ్యమని అన్నారు. రవాణా ఇంజినీరింగ్ వంటి రంగాల్లో పరిశోధనకు మరింత ప్రోత్సాహం అవసరమని సూచించారు. గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పీ హనుమంతరావు తన జీవిత అనుభవాలను పంచుకుంటూ, చదువే తన జీవితాన్ని పూర్తిగా మార్చిందని తెలిపారు. పేదరికం తన జీవనం గా సాగించిన తాను, తీవ్ర వివక్షను ఎదుర్కొన్నప్పటికీ చదువును వదలలేద న్నారు. "చదువుకుంటే తప్ప భవిష్యత్ లేదు అనే సత్యాన్ని నా జీవితం నిరూపించింది" అంటూ, ఈ రోజు అడిషనల్ ఎస్పీ స్థాయికి చేరుకోవడం విద్య వల్లే సాధ్యమైందని అన్నారు. 201213లో కేవలం 70 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ ప్రయాణం, 2023 నాటికి 51,700 మంది విద్యార్థులకు చేరుకుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్షలను పారదర్శకంగా, మెరిట్ ఆధారంగా నిర్వహించడం ద్వారా వేలాది గ్రామీణ విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు, ఉపాధ్యా యులు, వదాన్యులు, ఎడ్యుకేషనల్ ఎపిఫనీ కుటుం బ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యే సమాజ మార్పుకు మూలమని వక్తలు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి విజేతలు 7 వ తరగతి లో ప్రథమ స్థానం రమ్యశ్రీ, ద్వితీయ స్థానం సాయి కార్తీక్, తృతీయ స్థానంలో మనోజ్,10 వ తరగతి లో ప్రథమ స్థానం భారత్, ద్వితీయ స్థానం జాహ్నవి, తృతీయ స్థాన స్నేహిత ష్కర్ లకు నగదు బహుమతులు అందజేశారు .అలా గే జిల్లా స్థాయి మరియు మండల స్థాయి విజేతలకు నగదు బహుమతులు ,జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు ,ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకే షనల్ ఎపిఫని సభ్యులు కె హేమచంద్ర మోహన్, సి.హెచ్. నాగబాబు, ప్రొ.జి.రామారావు. వి.విశ్వ నాథ్, బి.వి.రామిరెడ్డి. కె.వి.యస్వీ.త్రినాథ్ రెడ్డి, చం దలూరుసుబ్రమణ్యం, టి.సుధాకర్ బాబు, పరిమి జగదీష్, మిరియాల శ్రీనివాసులు. దూదేకుల నబి, యన్.రాఘవ, యమా శ్రీనివాసులు, కనకదుర్గ, అవ్వారి శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు..



## అంబటి దిష్టిబొమ్మ దహనం చేసిన నాయకులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు ఎన్టీఆర్ విగ్రహం వద్ద, ఉలవపాడు అంబేద్కర్ విగ్రహం వద్ద అంబటి రాంబాబు దిష్టిబొమ్మను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం తగలబెట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఇష్టం వచ్చినట్లుగా దుర్భాషలాడినందుకు వైసిపి పార్టీ అంబాటి రాంబాబు దిష్టిబొమ్మను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీనివాసులు, నెల్లూరు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మద్దసాని మహేంద్ర, పార్లమెంటు కార్యవర్గ సభ్యురాలు దార్ల యల్లమందమ్మ, మండల మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ షాహుల్, భీమవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు జాజుల రవి, కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదామ్, నీటి సంఘం అధ్యక్షులు మెట్ట శ్రీనివాసుల రెడ్డి, జివి చలపతి రావు, కె.వెంకటరామరాజు, అంచుపోగు వాసు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఉగ్ర ఆధ్వర్యంలో ప్రజాదర్బార్



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సోమవారం ఉదయం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండలంలోని ప్రజలు తమసమస్యల పరిష్కారానికి అర్జీలు ఇవ్వాలని సిఎస్‌పురం పంచాయతీ వార్డు మెంబర్, మండల టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ ప్రజాదర్బార్ కార్యక్రమంలో అన్నిశాఖలకు చెందిన అధికారులు హాజరవుతున్నట్లు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమసమస్యల పరిష్కారానికి సులభతరమైన వేదికగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కరించుకోగలరని అదేవిధంగా ప్రజాదర్బార్ కార్యక్రమానికి వచ్చు ప్రజలు తమ సమస్యలకు సంభందించి అర్జీ మీద ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్, సచివాలయం వివరాలు రాయాలని ప్రతిష్టాత్మకంగా సమస్యల పరిష్కార వేదికగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ సద్వినియోగం చేసుకోవాలని మన్నేపల్లి కార్తీక్ నాయుడు ఒక ప్రకటనలో మండల ప్రజలకు తెలిపారు.

## అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహనానికి ఆహ్వానం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి, అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం మధ్యాహ్నం గం.3–00 లకు భట్టిప్రోలు రథం సెంటర్లో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహన కార్యక్రమం జరగనున్నదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తోనిగుంట్ల సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసుదీర్ఘ రాజకీయ అనుభవం,నాలుగు పర్యాయములు ముఖ్యమంత్రిగా పనిచేసిన మేధావి,అనుభవశీలి నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారిని అసభ్య పదజాలంతో నానా దుర్భాషలాడిన అంబటి రాంబాబు బహి రంగ క్షమాపణ చెప్పాలన్నారు.




## ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బోడవాడ మంద గుంట గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన. బోడవాడ మంద గుంట గ్రామ చరిత్ర. గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమంలో. కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన. నుత్యశ్రీ. డాన్స్ అకాడమీ చిన్నారులు. చిన్నారులు ప్రదర్శించిన. నృత్యం గ్రామస్తులను ఆకర్షించింది. చిన్న వయసులోని భారతీయ. సాంప్రదాయ. నుత్యాలను ప్రదర్శించ. చిన్నారులను పర్చూరు శాసనసభ్యులు. ఏలూరి సాంబశివరావు చిన్నారును ఆశీర్వదించి. జ్ఞాపికలను అందజేశారు .



## కుమారగిరిపై వెలసిన త్రిపురాంతకేశ్వరుడి చుట్టూ గిరి ప్రదక్షణ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రాతి శిలా శ్రీచక్రం మీద రాక్షస శివ భక్తులు నిర్మించిన ఏకైక శివాలయం త్రిపురాంతక క్షేత్రం. ఈ క్షేత్రంలో స్వయంభుగా బ్రహ్మ సూత్రం గలిగిన శివలింగం వెలసింది ఇక్కడి స్వామి శ్రీశైలం క్షేత్రం కంటే ముందుగా వెలసిన క్షేత్రం శ్రీపాదకేశ్వర వారి క్షేత్రం ఈ క్షేత్రంలో గత ఏడాది నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి గిరి ప్రదక్షణ చేస్తున్నారు గిరిప్రదక్షిణ వచ్చే భక్తులకు కొందరు భక్తులు అల్పాహారం మజ్జిగ మంచినీళ్లు అందజేస్తున్నారు ఈ క్షేత్రంలో ఒక్కసారి గిరి ప్రదక్షిణ చేస్తే అరుణాచలంలో మూడు ప్రతిక్షణం చేసినంత విలువ అని పురాణాలు చెబుతున్నాయి. అందుచేత త్రిపురాంతకం 24 గ్రామపంచాయతీ నుండి కాకుండా సుదూర ప్రాంతాల నుండి కూడా ఈ క్షేత్రానికి వచ్చి గిరిప్రదక్షిణ నిర్వహిస్తున్నారు ఈ గిరిప్రదక్షిణకు దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు అనిల్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకులు విశ్వం నారాయణ శర్మ మరికొన్ని ధార్మిక సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొని శివ శివ హరహర అంటూ శివనామస్మరణతో గిరిప్రదక్షిణ ఘనంగా నిర్వహించారు.

## 2 నుండి 4 వరకు 'యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే'

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండల పరిధిలో ఈ నెల 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు 'యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే' ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియదాసు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది మండలంలోని ప్రతి ఇంటికీ తిరిగి ఈ సర్వేను పూర్తి చేస్తారని పేర్కొన్నారు.మండల పరిధిలోని ప్రజలు, లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం మరియు పాన్ కార్డులను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. సచివాలయ సిబ్బంది అడిగిన వివరాలను అందించి సర్వేలో పాల్గొనవలసిందిగా కోరారు. ప్రభుత్వ పథకాలు, రాయితీలు పొందాలనుకునే వారు ఖచ్చితంగా ఈ సర్వే పూర్తి చేయించుకోవాలని, సర్వే చేయించుకున్న వారికి మాత్రమే భవిష్యత్తులో ప్రభుత్వ ప్రయోజనాలు వర్తిస్తాయని ఎంపిడిఓ స్పష్టం చేశారు. మండల ప్రజలందరూ సచివాలయ సిబ్బందికి సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గ్రామాల్లో ప్రజా సంఘాల కమిటీలు వేయాలి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొత్తపట్నంలోని వాసవి కళ్యాణ మండపంలో జరిగిన కొత్తపట్నం మండల వైఎస్ఆర్ సీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్ఆర్‌సీపీ ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం మండల పరిధిలోని అన్నీ గ్రామాల నుండి ప్రతి ఒక్క వైఎస్ఆర్ సీపీ కార్యకర్తకి నూతన కమిటీలలో అవకాశం కల్పించి రాబోయే 2029 ఎలక్షన్‌లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకునే విధంగా ప్రతిఒక్కరు పని చేయాలని చుండూరి రవిబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం మండల ఎంపీపీ, కొత్తపట్నం మండల పార్టీ అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ పరిశీలకులు వై.వెంకటేశ్వర్లు నాయుడు, జెడ్పీటీసీ లక్ష్మీ శారద, అల్లూరు గ్రామ సీనియర్ నాయకులు వీఆర్సి రెడ్డి, ఈతముక్కల గ్రామ సీనియర్ నాయకులు దాసూరి గోపాల్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర రైతు విభాగం జోనల్ ప్రెసిడెంట్ ఆళ్ళ రవీంద్ర రెడ్డి, మాజీ ఎంపీపీ బలగాని శ్రీనివాసరావు, ఒంగోలు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మలిశెట్టి దేవా, ఎస్సీ విభాగం జిల్లా కార్యదర్శి చిట్టిబాబు, కొత్తపట్నం మండల మహిళా నాయకురాలు రమాదేవి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పెన్షన్ పంపిణీపై డిఆర్‌డిఏ పిడి నారాయణ విచారణ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: కొత్తపట్నం గ్రామంలో శనివారం పెన్షన్ పంపిణీ సక్రమంగా పంపిణీ జరగలేదని అభిప్రాయంతో డిఆర్డిఏ పిడి నారాయణ పెన్షన్ దారులను పరిశీలించడం జరిగింది. కొంతమందికి పంపిణీ సర్వర్ సక్రమంగా లేని కారణంగా కొంత సమయం ఆలస్యం కావడంతో పెన్షన్‌దారులు సచివాలయానికి వెళ్లినట్లు తెలియజేశారు. అలాంటి ఇబ్బందులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పెన్షన్ దారులతో సమన్వయం పాటించి ఎలాంటి ఇబ్బందులు రాకుండా సూచనలు ఇవ్వాలని ఎంపీడీవో శ్రీకృష్ణకు సూచనలు జారీ చేశారు. పెన్షన్ ఇచ్చే సిబ్బంది స్థానికంగా పంపిణీదారుల వద్ద ఉండాలని తెలియజేశారు. పెన్షన్ దారులకు ఎలాంటి హసకోరియం కలగ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆ విధంగా సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వాలని పిడి నారాయణ ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట డిఆర్డిఏ ఏపీఓ వరప్రసాద్, ఎంపీడీవో శ్రీకృష్ణ, ఏపిఎం బలగాని ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సంపత్ సిసి రామారావు తదితరులు ఉన్నారు.

# వికసిత భారత్ లక్ష్యంగా బడ్జెట్ ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు


**బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి**



సూర్యప్రతినిధి, మార్కాపురం: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్2026 అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేదిగా ఉందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బడ్జెట్‌పై స్పందించిన ఆయన ఈ బడ్జెట్ వికసిత భారత్ నిర్మాణానికి మార్గనిర్దేశం చేస్తుందని అభిప్రాయపడ్డారు.. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళల అభివృద్ధి, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో మొత్తం ఖర్చు సుమారు 53.47 లక్షల కోట్లుగా నిర్ణయించడం చారిత్రాత్మకం అన్నారు. ఈ బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల అవసరాలు, రాష్ట్రాల అభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించబడిందని అభిప్రాయపడ్డారు. ఫార్మా హబ్‌లు, ఐటి పార్కులు, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగి యువతకు ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా అందుతాయని తెలిపారు. మొత్తంగా యూనియన్ బడ్జెట్2026 దేశ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసేలా, అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూపొందించబడిందని, ఇది అభివృద్ధి దిశగా మరో బలమైన అడుగుగా నిలుస్తుందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అభివర్ణించారు.

# కేంద్ర బడ్జెట్లో రాష్ట్ర అభివృద్ధికి తీరని అన్యాయం

**సిపిఎం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు**



పంగులూరు, మేజర్ న్యూస్: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉపయోగపడే ఏఅంశము లేదని, సిపిఎం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు అన్నారు. కేంద్ర బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ, ఈ బడ్జెట్లో రాష్ట్రానికి ఉపయోగపడేది ఏమీ లేకపోగా, మొత్తం ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేసే అనేక అంశాలు ఈ బడ్జెట్‌లో ఉన్నాయని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజన జరిగే సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీలను నెరవేర్చే అంశాలు ఏమీ లేవు అన్నారు. పశు వైద్య రంగాన్ని కూడా ప్రైవేట్ రంగానికి ఇచ్చే విధంగా బడ్జెట్లో ప్రవేశపెట్టారని, జాతీయ పశు సంపద ఉత్పత్తినీ ప్రైవేట్ రంగానికి కేటాయిస్తూ బడ్జెట్లో పెట్టారని అన్నారు. ఇప్పటికే వైద్యం ఖరీదైన వస్తువుగా మారిపోయి, పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇప్పుడు పశువైద్యం కూడా ప్రైవేట్ ఫరం చేస్తే, ఇక పశుసంపద కూడా లేకుండా పోయే ప్రమాదం ఉందని రంగారావు అన్నారు. తీర ప్రాంత పంటల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని, రాష్ట్రంలో అత్యధిక శాతం రైతులు సాగు చేసే మిర్చి,శనగ, పత్తి, మొక్కజొన్న వంటి పంటలను గురించి ప్రస్తావించలేదని అన్నారు. దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోయే అవకా శం ఉందని రంగారావు చెప్పారు. రైతులు నిత్యం ఎదుర్కొనే మార్కెట్ ధరల సమస్యల గురించి కూడా బడ్జెట్లో ప్రస్తావించలేదన్నారు. ప్రతి ఏటా రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతుల నష్టపోతున్నారని, అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రంగారావు అన్నారు. రాష్ట్రంలో ఈపాటి కే స్కిల్ డెవలప్మెంట్ కొరత ఉందని, స్కిల్ డెవలప్మెంట్ లేక నిరుద్యోగ యువత ఇబ్బంది పడుతుందని, దీనిని కూడా కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ రంగానికి అప్పగిస్తూ, నిధులు కూడా కేటాయించారని అన్నారు. యువతకు స్కిల్ డెవల ప్మెంట్ పై శిక్షణ ఇచ్చేందుకు విదేశీ స్కిల్ డెవల ప్మెంట్లకు ఇచ్చారని, దీనివలన నిధులు దారి మల్లే అవకాశం ఉందని రంగారావు చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలు,రాష్ట్ర భవిష్యత్తు ఏమి ప్రస్తావించ కుండా ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు నిరాశనే మిగిలిచ్చిందని రంగారావు అన్నారు.


# 10లోపు సంస్థాగత కమిటీలు పూర్తి చేయాలి

**భీమిలి నియోజకవర్గ వైసిపి విస్తృతస్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కదిరి**



కనిగిరి, మేజన్‌న్యూస్: వైసిపి పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు సంస్థాగతంగా కమిటీలు ఎంతో కీలకమని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. ఆదివారం భీమిలి నియోజకవర్గం వైసీపి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు మాట్లాడుతూ ఈ నెల 10 లోపు కమిటీలు పూర్తి చేసి నియోజక వర్గంలో వైసిపి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. అదే విదంగా చంద్రబాబు, లోకేష్ 5వేల కోట్లు విలువ చేసే 54ఎకరాల ప్రభుత్వ భూమిని తమ బంధువులకు సంభందించిన గీతం కళాశాలకు కట్ట బెట్టడం దారుణమన్నారు. ఆస్థలాన్ని ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించడం జరిగిందని ఇప్పుడు గీతం కళాశాలకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి లడ్డులో కొవ్వు పదార్థలు లేవని సుప్రీం కోర్ట్ చెప్పిన దేవుడుని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే కేసులు పెట్టి నాయకులకు, కార్యకర్తలకు ఇబ్బంది పెడుతున్నారని లోకేష్ రెడ్ బుక్ రాజ్యం నడుస్తుందని విమర్శించారు. మళ్ళీ మన ప్రభుత్వం వస్తుందని జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ఎవరు భయపడొద్దని చంద్రబాబు ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గం ఇంచార్జి, విజయనగరం జడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కెకె రాజు, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్, చింతలపూడి వెంకట్రామయ్య, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం పట్టణంలో సీఎం సహాయ నిధి (సిఎం ఆర్ఎఫ్) కింద మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను మొత్తం 55మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం టిడిపి కార్యాలయంలో జరిగింది. యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా చెక్కుల పంపిణీ జరిగింది. మొత్తం 55 మందికి 56,25,929 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించినట్లు ఎరిక్షన్‌బాబు తెలిపారు. వైద్య చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఈసహాయం ఎంతో ఉపశమనంగా ఉంటుందన్నారు. మార్కెట్ కమిటి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండలపార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, పోట్ల గోవిందు నాయకులు శనగ నారాయణరెడ్డి, కాకర్ల కోటయ్య, గజ్జల్లీ భాస్కరరావు, మేడికొండ అనిల్, మేడికొండ లక్ష్మణరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎండ్రపల్లిలో హోమియో ప్రభుత్వ భవనం

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని పుల్లలచెరువు మండలం ఎండ్రపల్లి గ్రామంలో ఆరోగ్య రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు,ముఖ్యంగా నిరుపేదలకు నాణ్యమైన హోమియోపతి వైద్య చికిత్సను అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో ప్రభుత్వ హోమియోపతి వైద్యశాల నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరు ఎరిక్షన్ బాబు ఆదివారం శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గూడూరు ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు ఆరోగ్య రక్షణ కల్పించడమే టీడీపీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఎండ్ర పల్లి పరిసర ప్రాంత ప్రజలు చిన్న అనారోగ్యానికి కూడా సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే నిష్ణాతులైన వైద్యుల పర్యవేక్షణలో హోమియో చికిత్స అందేలా ఈ ఆసుపత్రిని తీర్చిదిద్దుతున్నాం. ముఖ్యంగా సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్యం కావాలనుకునే రైతులకు, మహిళలకు, వృద్ధులకు ఇది ఒక వరప్రసాదం అని పేర్కొన్నారు.





మండలంలోనే మొదటి హోమియో కేంద్రంలి పుల్లల చెరువు మండలంలోనే ఇది మొట్టమొదటి ప్రభుత్వ హోమియోపతి కేంద్రం కావడం గమనార్హం.గత ప్రభుత్వాల హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఆరోగ్య రంగాన్ని తిరిగి గాడిలో పెడుతున్నామని, నియోజ కవర్గంలోని ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందే వరకు విశ్రమించబోమని బాబు స్పష్టం చేశారు. త్వరలోనే భవన నిర్మాణం పూర్తి అయిన వెంటనే హోమియో మందులు అందరికీ అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. పుల్లలచెరువు మండల ంలో ఇలాంటి హోమియో వైద్యశాల నిర్మాణం జరగటం ఆరోగ్యంగా చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు మంచి ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, మార్కెట్ కమిటి చైర్మన్ చేకూరి సుబ్బారావు, ఒడల పార్టీ అధ్యక్షుడు పొట్ల గోవిందు, మాజీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, సీనియర్ నాయకులు శనగ నారాయణరెడ్డి, బోగోలు వెంకట సుబ్బారెడ్డి, గజ్జల్లి భాస్కరరావు, మేడికొండ అనిల్, మేడికొండ లక్ష్మణరావు, వెంగయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు కేసనపల్లి బక్కయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆత్మ నాయుడు, మండల స్థాయి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, హోమియో వైద్య అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: పవిత్ర మాఘ మాస పౌర్ణ మి సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉలవపాడులో వేంచేసియున్న శ్రీరాముల వారి ఆలయం నందు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీ కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షుడు బాపనపల్లి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడు బలసా సురేష్ కుమార్, కార్యదర్శి పొన్నూరురామాం జనేయులు, ట్రెజరర్ దివ్యానంద గుప్తా, కమిటీ సభ్యులు మేడ సుబ్రహ్మణ్యం, మేడ శ్రీనివాసరావు, మద్దాలి ఆంజనేయులు, బాపనపల్లి పవన్ కుమార్, ఒక్కలగడ్డ మణికంఠ పలువురు పాల్గొన్నారు.



## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేష పూజలు


సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేకం విగ్రహానికి ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో నెలకొల్పి దేవ స్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహబాబు ఆధ్వర్యంలో దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసా దుశర్మ పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టును ఇతర దేవతామూ ర్తులను పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలు చేసి కర్పూరహారతులు ఇచ్చారు. అనంతరం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మజ సేవా నిరతి మరువలేనిది

దర్శి, మేజర్‌న్యూస్: పాఠశాల లోని చదివే విద్యార్థుల అభ్యున్నతికి హెచ్ఎం పద్మజా గురు ప్రసాద్ నిరంతరం కృషి చేశారని ఆమె సేవలు మరువలేనివని వక్తలు అన్నారు. శ్రీవెంకటేశ్వర కళ్యాణ మం డపంలో బీసీఎఫ్ ఆధ్వర్యంలో రాజాంపల్లి ప్రాథమిక పాఠశాల ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.యం.ఆర్ పద్మ జ గురుప్రసాదు ఉద్యోగ విరమణ మహోత్స వాన్ని టి.రాజశేఖర్ అధ్యక్షతన ఘనంగా జరి గింది. బి.వెంకటరావు సభ అధ్యక్షతన జరి గింది. ఈ సమావేశంలో పద్మజ గురించి వక్తలు మాట్లాడుతూ అటు కుటుంబాన్ని, ఇటు పాఠ శాలను ఎంతో ఉన్నతంగా తీర్చి దిద్ది ఎటువంటి సమస్యలు లేకుండా విద్యార్థుల అభివృద్ధికి 35 సం పాటు సేవలు దించారని అతి పెద్ద కుటుంబానికి పెద్దకోడలిగా మిగతా కుటుంబ సభ్యులకు ఆదర్శనీయంగా ఉంటూ కుటుంబ అభివృద్ధి కొరకు నిరంతరం పరితపించ చేవారు



అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్ జిల్లా కార్య దర్శి మీనిగ శ్రీను, ఏపీటిఎఫ్ పూర్వపు అధ్యక్షులు వి.జనార్ధన రెడ్డి, యూటీఎఫ్ మండల అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, అధ్యక్షులు బి.రంగారావు, బిసిఈఎఫ్ కోశాధికారి ప్రసాద రావు, సహాధ్యక్షులు పి.నజీర్, వేణు, పి.ఖాసిం, బి.శ్రీనివాసులు, పి.రంగారావు, వెంకటరెడ్డి, మానవతా జిల్లా ప్రధాన కార్యదర్శి కప్పురం శ్రీనివాస రెడ్డి, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## వీరభద్రాపురంలో ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో వెలసి ఉన్న ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సుఖశాంతుల కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పువ్వాడి జయమ్మ, పువ్వాడి చిన లక్ష్మయ్య, టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, బూత్ ఇంచార్జ్ గొడుగులూరి కిరణ్, పూనాటి వెంకటేశ్వర్లు, ధనింకుల రవి, పూనాటి పుల్లయ్య, పూనాటి ప్రభాకర్, పూనాటి భాస్కర్, గొడుగులూరి మోహన్ రావు, వంకాయలపాటి అనంతరావు, మన్నే చంద్రశేఖర్, పూనాటి ఆదినారాయణతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అంబేద్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన

చీరాల, మేజర్‌న్యూస్: డా. బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన చీరాలలో అంబేద్కర్ భవన్ లో ఆదివారం జరిగింది. డా. బి.ఆర్. అంబేద్కర్ ఉద్యోగుల ,సంఘం ఏపీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో "సంఘం శరణం గచ్ఛామి" అనే నాటకాన్ని ప్రదర్శించారు.ఈ నాటకంలో అంబేద్కర్ చిన్ననాటి కష్టాలు, సమాజంలో ఎదుర్కొన్న వివక్ష, విద్య ద్వారా సాధించిన విజయాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం, భారత రాజ్యాంగ నిర్మాతగా చేసిన సేవలను హృద్యంగా చూపించారు. బుద్ధుడు బోధించిన సమానత్వం, శాంతి, మానవత్వ సిద్ధాంతాలు అంబేద్కర్ జీవితానికి ఎలా దిశానిర్దేశం చేశాయో నాటక




రూపంలో వివరించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై నాటకాన్ని ఆసక్తిగా వీక్షించారు. అంబేద్కర్ ఆశయాలు నేటి తరానికి చేరేలా నాటకం సాగిందని ప్రేక్షకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ వరికూటి అమృతపాణి,కట్టావినయ్ కుమార్, ఎన్ జే. చిరంజీవి, ఎన్.పోలన్, జి. హరిహరరావు, ఏ. రామారావు, చుండూరి వాసు, దామర్ల శ్రీకృష్ణ మరియు అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మహాసేన వ్యవస్థాపకులతో ఆకుపాటి భేటీ

పామూరు, మేజర్‌న్యూస్: మహా సేన వ్యవస్థాప కులు రాజేష్ మహాసేనను కాకినాడ జిల్లాలోని ఉత్తరకంచి గ్రామం లోని వారి నివాసంలో పట్టణ రెండవ ప్రాదే శిక ఎంపీటీసీ సభ్యు లు ఆకుపాటి వెం కటేష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేష్ మహాసేనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.





## జడ్పిటిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్ జన్మదిన వేడుకలను ఆదివారం పూణే నగరంలో మండలానికి చెం దిన పలువురు నాయకులు అభిమానుల ఆనందోత్సాహాల మధ్య నల్లమడు గులకు చెందిన సూరిపోగు ఆంథోనీ(సర్పంచ్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కేక్ కటింగ్ చేసి అనంతరం ఒక రికొకరు పంచుకుని పలువురికి పంచిపెట్టి మేకల శ్రీనివాసులు యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం ఆపరేటర్ల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో స్వచ్ఛ రథం ఆపరేటర్ల ఎంపిక కోసం ఈనెల 7వ తేదీ లోపు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ బి.సురేష్ బాబు ఆదివారం తెలిపారు. స్వచ్ఛ రథం ఆపరే టర్లకు దరఖాస్తులు చేయదలచిన అభ్యర్థులు 3 ఏళ్ళు పాడి చెత్త స్క్రాప్ నిర్వహణ అనుభవం, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి. దరఖాస్తు దారులు ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, 10వేల రూపాయల డిమాండ్ డ్రాఫ్ట్ దరఖాస్తు జత చేసి ఎంపీడీఓకి అందజేయాలి. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు.

# అంబటి క్షమాపణ చెప్పు: ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్



పామూరు, మేజర్‌న్యూస్: వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాం బాబు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుని ఉద్దేశించి చేసిన అసభ్య, దిగజారుడు వ్యాఖ్యలు సభ్య సమాజాన్ని సిగ్గుతో తలదించుకునేలా చేశాయని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. మంత్రి హోదాలో పనిచేసిన వ్యక్తి నోట నుంచి ఉచ్ఛరిం చడానికి కూడా వీలు లేని బూతులు రావడం వ్యక్తిగత అహంకారానికి కాదు అది మొత్తం వైసీపీ రాజకీయ సంస్కృతికి అద్దం అన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు ఉండొచ్చు గానీ అసభ్య పదజాలం వినియోగించ చడం అనాగరి కతకు పరాకాష్ట అని స్పష్టం చేశారు. ఇదే వైసీపీ నైజానికి నిదర్శనంగా గతం లో పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా చంద్ర బాబును కాల్చాలి మూడేళ్లలో చంద్రబాబు ఎగిరి పోతాడు అంటూ నోటికొచ్చినట్టు మాట్లాడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా వైసీపీ డీఎన్ఏనే అంత అని యారవ రమా శ్రీని వాస్ అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘా తం కలిగించేలా రాజకీయ అలజడులు సృష్టించ చేలా వైసీపీ కావాలనే కుట్రలు పన్నుతోందన్నారు.



## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పూర్తి చేయాలి

### ఇన్చార్జి ఎంపీడీవో మహబూబ్‌బాషా

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ) సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే సచివాలయ సిబ్బంది వంద శాతం పూర్తి చేయాలని ఇన్చార్జి ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2వ తేది సోమవారం నుండి 4వ తేదీ వరకు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సచివాలయం నందు పనిచేస్తున్న సిబ్బంది అందరూ పాల్గొని 100శాతం సర్వే పూర్తి చేయాలని ఏ శాఖ వారికి మినహాయింపు లేదని కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు జారీ చేశారని సర్వేలో ఎవరు పాల్గొనకపోయినా శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని ప్రజలందరూ సర్వేలో స్వచ్ఛందంగా పాల్గొని సర్వేకు తమ వంతు సహకరించాలని కోరారు. సర్వే పర్యవేక్షణకు మండల స్థాయి అధికారులను నియమించినట్లు తెలిపారు.

## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేష అలంకరణ



దర్శి, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ అమ్మవారికి భక్తులు విశేషా అలంకరణ చేశారు. శ్రీ నిదానంపాటి లక్ష్మీ అమ్మవారికి భక్తులు వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరింప చేశారు. గర్భగుడితో పాటు దేవాలయాన్ని పూలమాలతో అలంక రంప చేశారు. దర్శికి చెందిన అమ్మవారి భక్తుడు కట్టే కోట హరీష్ ప్రతి ఆదివారం వివిధ రకాల పూలతో దేవాలయాన్ని అలంకరణ చేస్తుంటాడు. ఇటీవల జరిగిన అమ్మవారి అన్నదాన కార్యక్రమానికి హరీష్ భారీ విరాళాన్ని దేవాలయ అధికారులకు అందజేశారు.

## బాల తిరుమలనాథస్వామి దేవాలయానికి సిమెంట్ రోడ్డు

### సర్పంచ్ భువనేశ్వరి మల్లికార్జున్‌రెడ్డి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి పంచాయతీలోని బాలతిరుమలనాథస్వామి దేవాలయం కొండ పైకి వెళ్ళుటకు సిమెంట్‌రోడ్, మహాశివరాత్రి, ఉగాదికి రాయ సీమ, కర్ణాటక ప్రాంతాల నుండి మహిళలు చిన్నారులు శివమాల ధరించిన స్వాములు శ్రీశైలం కాలినడకన వెళ్లే యాత్రికులకుభక్తులకు శివ స్వాములకు భోజనశాల కొరకు షెడ్ నిర్మాణ పనులు యడవల్లి సర్పంచ్ ఏరువా భువనేశ్వరి భర్త మల్లికార్జున రెడ్డి ప్రారంభించారు. కరణం శ్రీనివాస్, బి.శ్రీరాములు, రామయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడే మహాశివరాత్రి ఏర్పాట్లపై సమావేశం

త్రిపురాంతకం, మేజర్ న్యూస్. మార్కాపురం జిల్లాలో సుప్రసిద్ధమైన ఏకైక శివాలయం శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి మహా శివరాత్రి మహోత్సవాలు ఈనెల 3న శ్రీమత్ బాలా త్రిపుర సుందరీ వారి ఆలయ సన్నిధిలో సమావేశం నిర్వహించను న్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి అనిల్ తెలిపారు. ఈ సమావేశానికిజాయింట్ కలెక్టర్ జిల్లాస్థాయి అన్ని శాఖల అధికారులతో అన్ని సామాజికవర్గాల నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని సామాజిక వర్గాల వారు హాజరు కావలసిందిగా దేవస్థానం కార్యనిర్వహణాధికారిఅనిల్ కుమార్ కోరారు.

# కేంద్ర బడ్జెట్‌పై భిన్నస్వరాలు

## కేంద్ర బడ్జెట్ అద్భుతం

### జనసేన జిల్లా అధ్యక్షులు, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ అన్నీ వర్గాల అభివృద్ధే లక్ష్యంగా దృష్టిలో పెట్టుకొని ప్రవేశ పెట్టినట్లు ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, షేక్ రియాజ్ షేక్ రియాజ్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. విభజన లోటులోని ఆంధ్రప్రదేశ్ వినతిని మన్నించి, పోలవరానికి రూ.3,320 కోట్లు, అమరావతికి రూ.1,129 కోట్లతోపాటు తదితర పనులకు నిధులు కేటాయించి, సమతుల్య బడ్జెట్ కేటాయించారు. బడ్జెట్‌తో ఏపీకి గణనీయమైన మేలు జరగనుంది, 7 నగరాల మధ్య హైస్పీడ్ రైళ్ళు అనుసంధానం, 2047 వరకు డేటా సెంటర్లకు పన్ను ప్రోత్సాహకాలు, ఎలక్ట్రానికి రంగానికి మరింత ఊతం ఇస్తుంది, ఏ.పిలో మినరల్ కారిడార్ ద్వారా ఏపీకీ మరింత లబ్ది పేర్కొన్నారు. బడ్జెట్‌ను సమర్ధవంతంగా వినియోగించుకుని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి శక్తినివ్వడం కోసం కృషి చేస్తున్న నిర్మలా సీతారామన్‌కి షేక్ రియాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వికసిత్ భారత్‌కు బడ్జెట్ బలమైన అడుగు

### బిజెపి జిల్లా అధ్యక్షులు శెగ్గం శ్రీనివాసరావు



ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ నాయకత్వంలో మరో రికార్డు బడ్జెట్ అని ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ బడ్జెట్ మన దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మరింత బలంగా నడిపిస్తుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తమ 9వ బడ్జెట్‌లో రికార్డు స్థాయిలో రూ 12.2 లక్షల కోట్లు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కేటాయించారు. ఇది రోడ్లు, రైల్వే, హైవేస్, హై-స్పీడ్ రైల్ కారిడార్లు, ఫ్రైట్ కారిడార్లు వంటివాటికి పెద్ద బూస్ట్ ఇస్తుంది. మన ప్రకాశం జిల్లాలోని రైతులు, యువత, చిన్న వ్యాపారులు, మధ్య తరగతి ప్రజలకు ఇదిగొప్పఅవకాశాలు తెరుస్తుందన్నారు.

## ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్

### - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు



కేంద్ర బడ్జెట్ పేద ప్రజల ఆశలను అడియాసలు చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు విమర్శలు చేశారు. ఆదివారం నాడు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ ఇది విదేశీ - కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్ అని, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌గా రూపొందించినట్లు విమర్శించారు. విభజన చట్టం ప్రకారం రావాల్సిన హామీలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ, జాతీయ విద్యా సంస్థలకు కేటాయింపులు లేవని పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటి, యూనివర్సిటీ నిర్మాణం, రామాయపట్నం పోర్టు, రాజధాని నిర్మాణంపై స్పష్టత లేదన్నారు. ప్రపంచ బ్యాంకు రుణాన్నే మళ్లీ ప్రస్తావించారని, రాష్ట్ర విజ్ఞప్తులను, ప్రజల ఆకాంక్షలను కేంద్రం విస్మరించిందన్నారు. ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చినా, బడ్జెట్‌లో కేటాయింపుల ఊసే లేదని, రామాయపట్నం పోర్టు, ట్రిపుల్ ఐటి, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ తదితర అంశాల ప్రస్తావన లేదన్నారు. దశాబ్దాలుగా ఎంఎస్ఎంఇల అభివృద్ధి బోర్డులకు పరిమితం అవుతుంది తప్ప జిల్లా వెనుకబాటు తనాన్ని గుర్తించిన కేంద్రం ఆదామాషాలో నిధులు కేటాయించ లేదని దుయ్యబట్టారు.జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10,000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## ఆంధ్ర రాష్ట్రానికి మొండి చెయ్యి

### సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్.నారాయణ



2025 - 26 బడ్జెట్లో మొత్తం వ్యయం రూ 50, 65,345 కోట్లుగా ప్రకటించి సవరించిన అంచనాలలో అదే రూ 49,64,842 కోట్లకు తగ్గించి ఇప్పుడు మళ్లీ రూ 53,47,315 కోట్లు ఘనంగా ప్రకటించారని ఇది పేద ప్రజలను అంకెల గారండి తో మోసగించడమేనని సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి యం. యల్. నారాయణ విమర్శించారు. ఆదివారం ఆయన కేంద్ర బడ్జెట్ పై ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ ప్రాజెక్టుకు త్యాగం చేసిన పోలవరం, వెలిగొండ తదితర ప్రాజెక్టు నిర్వాసితులకు నిధులు కేటాయించడంలో తీవ్ర అన్యాయం చేశారన్నారు.

## అంకెల గారడీ బడ్జెట్

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు



కేంద్ర ఆర్థిక మంత్రి ఆదివారం నాడు ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీతో ప్రజల్ని మభ్యపుచ్చి, మోసం చేసే బడ్జెట్ అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు విమర్శించారు. ఈ బడ్జెట్ గ్రామీణ అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగ సమస్యను, వ్యవసాయ రంగ సంక్షోభాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు. ప్రకటించిన కేటాయింపుల్లో కూడా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. గత బడ్జెట్ 50,65,345 కోట్లు ప్రకటించి, 49,64,842 కోట్లకి సవరించారని అన్నారు. 100 నుండి 125 రోజులకు పని దినాలు పెంచామని చెబుతున్న ప్రభుత్వం అందుకు అవసరమైన 2.5 లక్షల కోట్లు కేటాయించకుండా కేవలం 95 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు.

# క్యాటరింగ్ అసోసియేషన్ ఫెడరేషన్ ఆఫ్ ఒంగోలు కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ఒంగోలు, మేజర్‌న్యూస్: బచ్చల బాలయ్య సంజీవమ్మ కళ్యాణ మండపంలో ఘనంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. జెమిని శ్రీనివాస్‌ని గౌరవాధ్యక్షులుగా ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించి కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. తొలుత జిల్లా సెక్రెటరీ ఆరిభవన్ సుబ్రహ్మణ్యం ప్రారంభ ఉపన్యాసం చేసి అందరం ఒకరికొకరు సహకరించుకొని రాష్ట్రానికి పేరు తేవాలని కోరారు. గౌరవ అధ్యక్షులు అన్నం శ్రీను, జిల్లా ప్రెసిడెంట్ పమిడి చంద్రశేఖర్ మాట్లాడుతూ మా జిల్లా సహకారం ఒంగోలు క్యాటరింగ్ అసోసియేషన్ వారికి ఉంటాయి. అన్ని విధాలుగా తోడ్పాటునందిస్తామని తెలిపారు ట్రెజరర్ వల్లంశెట్టి నాగరాజు, వర్మాస్ తమ్మి రాజు (చిన్న) అందరం ప్రభుత్వ కార్యక్రమాలకి ప్రజలకి మంచి ఆహారాన్ని అందించి పేరు తెచ్చుకోవాలని కోరారు. ట్రెజరర్ వల్లన్శెట్టి నాగరాజు రాష్ట్రంలో జిల్లాకి ఒంగోలు పట్టణానికి అదేవిధంగా మనకి ఆర్డర్లు ఇచ్చే ప్రజలకి మంచి ఆహారాన్ని తయారు చేసి టైంకి పంపించే విధంగా ఉండాలని సభ్యులందరినీ కోరారు. తదుపరి ఒంగోలు క్యాటరింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మూతిని శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేశారు. సెక్రటరీ నంగనం శివయ్య, ట్రెజరర్ బట్టి వెంకన్న ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టి సుబ్రహ్మణ్యం ప్రమాణ స్వీకారం చేసి తర్వాత కార్యవర్గ సభ్యులైన వైస్ ప్రెసిడెంట్ మాలే గంగిరెడ్డి, సుంకర రాదేష్, ఆర్కే కిషోర్, జాయింట్ సెక్రెటరీగా పువ్వాడ వెంకట సురేష్, బొంతల అర్జున్ బాబు, సొప్ప శివకుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా అప్పల వీర వెంకట సాయిరాం, పీక రమేష్, పాటిబండ్ల సుధాకర్, బత్తుల శీను, మాస్టర్ కార్తీక్ చేత కామేపల్లి శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేయించి మీరందరూ అసోసియేషన్‌కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన లైఫ్ మెంబర్లను స్పాన్సర్స్‌కు ఒంగోలు అసోసియేషన్ వారు ఘనంగా సత్కరించారు. వీరిలో మూర్తి స్వీట్స్, అల్లూరయ్య స్వీట్స్, పాలు పెరుగు హరిబాబు, సీజన్స్ 4 ఐస్ క్రీమ్ వారికి, కూరగాయల సుబ్బారెడ్డి ఎల్ఈడి కౌంటర్స్ శెట్టి శ్రీనివాస్, ఎనిబర వెల్నన్, సుధాకర్, కిల్లి నరేంద్ర, ఆదర్శ హోటల్ నారాయణ తదితరులకు వల్లంశెట్టి నాగరాజు ఘనంగా సన్మానించి షీల్డ్ బహుకరించారు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోటి మాస్టారు తన సహాయాన్ని అందించి కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. బచ్చల బాలయ్య కళ్యాణమండపం ఆర్గనైజర్ శ్రీనివాస్ ఎల్ఈడి రవికుమార్రెడ్డి, ఫొటోస్ వీడియోకి సహకరించిన మీడియా మిత్రులకు, వివిధ ప్రాంతాల నుంచి నుంచి విచ్చేసిన అతిథులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## గ్రామీణ ప్రజల ఐక్యతకు నిదర్శనం తిరునాళ్లు: ఎమెల్యే జివి

దర్శి, మేజర్‌న్యూస్: అన్నదాతల ఆరుగాలం కష్టపడి శ్రమించి పంటలు చేతికి వచ్చిన తర్వాత రైతులు తమ ఇష్ట దైవానికి తిరునాళ్ల నిర్వహించటం ఏళ్ల తరబడి వస్తున్న ఆనవాయితీ అని, ఈ తిరునాళ్లలో ప్రజల ఐక్యతకు నిదర్శనమని పలనాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఎంత రోజుల మండలంలోని రవారంలో ఆదివారం జరిగిన కొండ గురునాథ స్వామి తిరునాళ్లలో ఆయన పాల్గొన్నారు. తిరునాళ్ల సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో ఐదు ప్రభలను ఏర్పాటు చేశారు. దర్శి మండలం శేషంవారిపాలెం సిద్దిన చెందిన టిడిపి నాయకులు ఒక ప్రభను ఏర్పాటు చేయగా ముండ్లమూరు మండలంలోని కమ్మవారిపాలెం వేముల బ్రహ్మ గ్రామాలకు చెందిన టిడిపి కార్యకర్తలు ప్రభలను ఏర్పాటు చేశారు. ఆప్రభల వద్దకు వెళ్లి నిర్వాహకు లతో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, గుంటూరు జిల్లా సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున్ మాట్లాడారు. కార్యక్రమానికి ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు, విగ్రహానికి జీవి ఆంజనేయులు, మక్కిన మల్లికార్జున్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.